aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610
VINTAARA INSTITUTE OF TECHNOLOGY
Build Your Dream Career
ADMISSION OPEN
HYDERABAD & VIJAYAWADA & VISAKHAPATNAM & GUNTUR

నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
బుధవారం
8-07-2026
సంపుటి : 01 సంచిక :107 పేజీలు : 08 వెల :₹ 5/-
తెలుగు దినపత్రిక

BESQATI
www.besqati.com
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com



## మన బంధానికి పునాది
# రామాయణ, మహాభారతాలే

- ఇండోనేసియా పార్లమెంటులో మోదీ కీలక వ్యాఖ్యలు
- ఇండోనేసియా పార్లమెంటును ఉద్దేశించి ప్రధాని మోదీ కీలక ప్రసంగం
- రెండు దేశాల ప్రాచీన, సాంస్కృతిక, చారిత్రాత్మక బంధాల ప్రస్తావన
- సముద్రం విడదీయలేదు కలిపిందని వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ**
ఇండోనేసియా పర్యటనలో ఉన్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ– ఆ దేశ పార్లమెంటును ఉద్దేశించి చేసిన ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఇండోనేసియా సంబంధాల చారిత్రక, సాంస్కృతిక, పుణ్యాత్మక ప్రాధాన్యాన్ని వివరించారు. రెండు దేశాల మధ్య బంధం సముద్రంతో కాకుండా వేల ఏళ్ల చరిత్ర, సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వంతో ముడిపడి ఉందని ఆయన పేర్కొన్నారు. సముద్రం ఎప్పుడూ రెండు దేశాల్ని

-మిగతా 3 లో



## పుంజుకున్న నైరుతి రుతుపవనాలు

- జూలై తొలి వారంలో 11 శాతం అధిక వర్షపాతం
- రానున్న రోజుల్లో విస్తారంగా వర్షాలు
- అల్పపీడనంతో పలుచోట్ల భారీ వర్షాలు
- ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు ఐఎండీ హెచ్చరిక

**న్యూఢిల్లీ,**
ఈ సంవత్సరం మందకొడిగా ప్రారంభమైన నైరుతి రుతు పవనాలు పుంజుకున్నాయి. జూలై మొదటి వారంలో దేశమంతటా మిగులు వర్షపాతం నమోదైంది. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా డాటా ప్రకారం.. సాధారణంగా జూలై 1 నుంచి జూలై 6 వరకు నమోదయ్యే 48 మి.మీకు బదులుగా 53.3 ఎంఎం వర్షపాతం రిక్షార్డైంది. ఇది 11 శాతం ఎక్కువని ఐఎండీ తెలిపింది.ఇస్రోకు చెందిన చిత్రాలు కూడా రుతు పవనాల పునరుజ్జీవనాన్ని సూచిస్తున్నాయి. అరేబియా సముద్రం నుంచి బంగాళాఖాతం వరకు, హిమాలయ పాద పర్వత ప్రాంతం వరకు క్రియాశీలక వాతావరణ వ్యవస్థల ప్రభావంతో ఉంది. దీని కారణంగా రానున్న రోజుల్లో విస్తృతంగా వర్షాలు పడుతాయని అంచనా వేస్తున్నారు. కాగా, బంగాళాఖాతంలోని అల్పపీడనం కదులుతున్నందున రానున్న 36 నుంచి 48 గంటల్లో ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్ ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురువవచ్చును ఐఎండీ హెచ్చరించింది.

## కాళేశ్వరంపై ప్రభుత్వానికి
# దురుద్దేశం లేదు


### మరమ్మతులకు వెళ్తే... మొత్తం కూలే ప్రమాదం

- ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్
- ఎన్‌డీఎస్‌ఏ చెప్పినట్టే చేస్తాం
- ఎల్‌నినోకు కాళేశ్వరంను ముడిపెట్టి రాజకీయం చేస్తున్నారు
- కేసీఆర్‌ది ఆర్థిక ఉగ్రవాద కుటుంబం ఆయన లేఖ రాస్తే మేడిగడ్డపై ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటు చేస్తాం
- ప్రభుత్వాన్ని ఒప్పిస్తే మూడేండ్లు ఆయనకే కాంట్రాక్ట్ ఇస్తాం
- బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టండి
- ప్రజాప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు

**హైదరాబాద్–07జూలై (మహాప్రభ )**
ఎల్‌నినో పేరు చెప్పి కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టి, తెలంగాణ ప్రజలకు వాస్తవాలు వివరించాలని ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులకు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సంబంధిత అధికారులు కాళేశ్వరంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం సీఎం మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదన్నారు. ప్రాజెక్టును సరిదిద్దే ప్రయత్నంలో పొరపాట్లు జరిగితే ఎనలేని నష్టం వాటిల్లుతుందని హెచ్చరిం చారు. దీనిపై కనీస అవగా హన లేకుండా బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్‌రావు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. 'కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలకు శిక్ష పడకూడదు. రాష్ట్ర ప్రజలు కట్టిన పన్నులు గోదావరి పాలు కాకూడదు. మూడు బ్యారేజీలతో ఉపయోగముంటే...

-మిగతా 3 లో





## బ్యాట్లెత్తిసిన భారత్..

- 125 రన్స్ తేడాతో అతి పెద్ద పరాజయం
- మూడో టీ20లో ఇంగ్లండ్ ఘన విజయం

3

3

### మీ సీఎం ఏం చేయాలో
## సుప్రీంకోర్టు చెప్పాలా'..

- తమిళనాడులో ప్రతిపక్ష డీఎంకేపై సుప్రీంకోర్టు ఫైర్
- రాజకీయ విభేదాలకు కోర్టును వేదిక చేయొద్దని హితవు
- సీఎం పర్యటనలపై ఆంక్షల వాదనను తప్పుబట్టిన ధర్మాసనం
- పిటిషన్‌ను ఉపసంహరించుకున్న డీఎంకే
- కరూర్ తొక్కిసలాట కేసులో కొనసాగుతున్న సీబీఐ దర్యాప్తు



### కేసీఆర్ కుటుంబం
## వేల కోట్ల అవినీతి

- కాళేశ్వరం ప్రాజెక్టును "కూలేశ్వరం"గా మార్చింది
- ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ కు మాట్లాడే నైతిక హక్కు లేదు
- సాంకేతిక పరీక్షల అనంతరమే పునరుద్ధరణ పనులు
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్–07జూలై (మహాప్రభ )**
కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ కుటుంబం వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని, ఇంజినీర్ల సూచనలను పక్కనబెట్టి కేసీఆర్ ఏకపక్ష నిర్ణయాలతో వ్యవహరించడం వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు "కూలేశ్వరం"గా మారిందని ఆరోపించారు. కాళేశ్వరం పేరుతో జరిగిన అక్రమాలు రాష్ట్ర ప్రజలకు తెలిసిందేనని ఆయన అన్నారు. తానే ఇంజినీర్నంటూ కేసీఆర్ వ్యవహరించడం వల్ల ప్రాజెక్టు నాణ్యత దెబ్బతిందని, ఇప్పుడు కేటీఆర్ కూడా అదే అహంభావంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. వారం రోజుల్లో కాళేశ్వరం ద్వారా నీళ్లు ఇస్తామని చెబుతున్న కేటీఆర్, బీఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదిన్నరేళ్లలో


-మిగతా 3 లో

# ఒప్పందం కుదరాలి–లేదంటే యుద్ధమే

- ఇరాన్‌పై ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- చర్చలకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని ట్రంప్ వ్యాఖ్యలు
- అవసరమైతే గంటల వ్యవధిలో కీలక మౌలిక వసతులను ధ్వంసం చేయగలమని హెచ్చరిక

3

ఒప్పందం చేసుకోండి... లేకపోతే యుద్ధమే!" అంటూ ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. చర్చలకు తాము సిద్ధమేనని స్పష్టం చేస్తూనే, అవసరమైతే గంటల వ్యవధిలోనే ఇరాన్ కీలక సైనిక, అణు స్థావరాలను ధ్వంసం చేసే సామర్థ్యం అమెరికాకు ఉందని ప్రకటించగా... ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ తీవ్రంగా ఖండిస్తూ ప్రతిస్పందించింది.





## వీబీ గ్రామ్‌జీ రాష్ట్ర బడ్జెట్ రూ.6,311 కోట్లు

- ఈ ఏడాది లక్ష్యం 12 కోట్ల పనిదినాలు
- నేటి నుంచి సర్పంచ్‌లు, కార్యదర్శులకు 3 రోజులపాటు శిక్షణ
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్ –07జూలై (మహాప్రభ )**
వీబీ గ్రామ్ జీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.6,311 కోట్ల బడ్జెట్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, వీబీ గ్రామ్ జీ పథకం అమలు,16వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, తాగునీటి సరఫరా తదితర అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్లు, ఇంజినీర్–ఇన్–చీఫ్‌లు, ఇతర పంచాయతీ రాజ్ అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జూలై నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు రాష్ట్రవ్యాప్తంగా 12 కోట్ల పని దినాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో నెలకు కనీసం వెయ్యి పని దినాలు సృష్టించేలా కార్యాచరణ రూపొందించాలనీ, రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ 5 లక్షల మంది కూలీలకు ఉపాధి కల్పించే దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖలో

-మిగతా 3 లో

### గురుకులాలు, హాస్టళ్లలో
# క్లీన్ అండ్ గ్రీన్



### మెనూ అమలులో రాజీ ఉండొద్దు

- బీసీ స్టడీ సర్కిల్స్ బలోపేతానికి ప్రత్యేక కమిటీ
- 16 నుంచి కులవృత్తుల మేళా.. అన్ని కులాలకు అవకాశం
- స్కిల్ డెవలప్‌మెంట్‌తో బీసీలకు మరిన్ని ఉపాధి అవకాశాలు
- ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్స్‌పై అధ్యయనం చేయాలి
- బీసీ సంక్షేమ శాఖలో సంక్షేమం, నాణ్యత, ఉపాధి కల్పనకు ప్రాధాన్యత
- బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్–07జూలై (మహాప్రభ )**
గురుకులాలు, హాస్టళ్లు ప్రారంభమై 20 రోజులు పూర్తైన నేపథ్యంలో గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై బీసీ సంక్షేమ శాఖకు సంబంధించిన కార్యక్రమాలపై సచివాలయంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గురుకులాలు, హాస్టళ్లు పరిశుభ్రంగా, పచ్చదనంతో కూడిన క్లీన్ అండ్ గ్రీన్ వాతావరణంలో ఉండేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూను అన్ని గురుకులాలు, హాస్టళ్లలో తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. జిల్లా బీసీ సంక్షేమ

-మిగతా 3 లో



### వయనాడ్‌లో
## బీభత్సం..

- కొండచరియలు విరిగిపడి ముగ్గురు మృతి..
- శిథిలాల కింద చిక్కుకున్న పలువురు
- ఘటనా స్థలంలో సహాయక చర్యలు ముమ్మరం
- ఎన్‌డీఆర్ఎఫ్, రెస్క్యూ బృందాల గాలింపు
- మరోసారి కొండచరియల ప్రమాదంపై ఆందోళన

**వయనాడ్ –07జూలై (మహాప్రభ )**
కేరళలోని వయనాడ్ జిల్లాలో దారుణ ప్రమాదం జరిగింది. టన్నెల్ వద్ద కొండ చరియలు విరిగిపడిన ఘటనలో ముగ్గురు మరణించారు. మట్టిదిబ్బల కింద మరికొందరు చిక్కుకున్నారు. ఈ ఘటన కేరళలోని వయనాడ్ జిల్లా, మెప్పాడి సమీపంలోని కల్లాడి వద్ద మంగళవారం జరిగింది. స్థానిక మీనాక్షి బ్రిడ్జి వద్ద ఒక టన్నెల్ కోసం తవ్వాలు, నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఆ మట్టిదిబ్బలు, రాళ్ల కింద పలువురు చిక్కుకుపోయారు. వీరిలో ముగ్గురు మరణించారు. ఘటనపై సమాచారం అందుకున్న

-మిగతా 3 లో

## జమ్మూ కాశ్మీర్‌లో ఆకస్మిక వరదలు..

- పలు ఇండ్లు, వాహనాలు ధ్వంసం



**న్యూఢిల్లీ -07జూలై (మహాప్రభ )**
జమ్మూ కాశ్మీర్‌లోని దోడా జిల్లాలో భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు బీభత్సం సృష్టించాయి. రోడ్లు జలమయ మయ్యాయి. థాత్రి, గండోహ్, బలేస్సా ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొండచరియలు విరిగిపడటం, వరద నీరు ఇళ్లల్లోకి చేరడం వల్ల రోడ్లు ధ్వంసమై సాధారణ జనజీవనం స్తంభించింది. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు సంభవించి వాగులు పొంగిపొర్లడంతో బండరాళ్లు, శిథిలాలు కొట్టుకుపోయి అనేక ఇళ్లు, వాహనాలు దెబ్బతిన్నాయి.వరదల కారణంగా థాత్రి వద్ద దోడా-కిష్త్వార్ జాతీయ రహదారి కూడా మూసివేశారు. దీంతో ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ నష్టాన్ని అంచనా వేస్తున్నారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టింది. రాకపోకలకు అంతరాయం కలిగించిన రహదారులపై పేరుకుపోయిన శిథిలాలను తొలగించి, ట్రాఫిక్‌ను పునరుద్ధరించే ప్రయత్నం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## బహ్మోస్ మిస్సైల్ కొనుగోలుకు ఇండోనేషియా ఒప్పందం..

-సంతకం చేసిన ప్రధాని మోదీ



**బ్యాంకాక్,-07జూలై (మహాప్రభ )**
బ్రిక్స్ సభ్య దేశం ఇండోనేషియాకు సూపర్‌సోనిక్ బ్రహ్మోస్ క్రూయిజ్ క్షిపణులను అమ్మేందుకు ఆ దేశంతో భారత్ ఒప్పందం కుదుర్చుకున్నది. ఇండోనేషియా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఆ ఒప్పందంపై సంతకాలు చేశారు. బ్రహ్మోస్ తో పాటు అస్త్రా ఎయిర్ టు ఎయిర్ మిస్సైల్ కొనుగోలుపై కూడా రెండు దేశాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. వీటితో పాటు అనేక రక్షణ, ఆర్థిక రంగాల్లో సహకారం కొనసాగనున్నది. బ్రహ్మోస్‌కు చెందిన రెండు బ్యాటరీ సిస్టమ్‌లను ఇండియా సరఫరా చేయనున్నది. ఆ క్షిపణి విలువ సుమారు 200 మిలియన్ల డాలర్లు ఉంటుంది. బ్రహ్మోస్ బ్యాటరీలో మొత్తం నాలుగు లాంచర్లు, 12 రెడీ టు ఫైర్ క్షిపణులు ఉంటాయి. వీటితో పాటు కొంత ఎక్విప్మెంట్, వెహికిల్స్ కూడా ఉంటాయి. ఫిలిప్పీన్స్, వియత్నాం దేశాలకు కూడా బ్రహ్మోస్‌ను అమ్మేందుకు త్వరలో ఆ దేశాలతో ఇండియా ఒప్పందం కుదుర్చుకోనున్నది.ఇండియా, రష్యా దేశాలు సంయుక్తంగా బ్రహ్మోస్ క్షిపణిని డెవలప్ చేస్తున్నాయి. భారత్‌లోని బ్రహ్మపుత్ర, రష్యాలోని మోస్కావ్ నదుల పేరు నుంచి బ్రహోస్‌ను నామకరణం చేశారు. ధ్వని వేగం కన్నా అధిక స్పీడ్‌తో ప్రయాణించే క్రూయిజ్ క్షిపణి ఇది. బ్రహ్మోస్ కొనుగోలుపై మోదీ, ప్రబోవో సుబియాంటో సంతకం చేశారు. ఇప్పటికే ఫిలిప్పీన్స్‌కు ఈ క్షిపణిని అమ్మారు. అయితే ఆపరేషన్ సింధూర్ తర్వాత బ్రహ్మోస్ అమ్మకాలు జోరందుకున్నాయి. ఎయిర్ టు ఎయిర్ మిస్సైల్ అస్త్రాను కూడా ఇండోనేషియా కొనుగోలు చేయనున్నది. డీఆర్డీవో దీన్ని డెవలప్ చేసింది. ఆపరేషన్ సింధూర్ సమయంలో భారతీయ వైమానిక దళం దీన్ని వినియోగించింది.

## గోవుల కాపరిపై అటాక్ చేసిన సింహం..

**భావనగర్**
**న్యూఢిల్లీ -07జూలై (మహాప్రభ )**



గుజరాత్‌లో ఓ సింహం గోవుల కాపరిపై పంజా విసిరి అతన్ని బంధించేసింది. ఈ ఘటన భావ్‌నగర్ జిల్లాలో జరిగింది. ఆ ఘటనకు చెందిన వీడియో వైరల్ అవుతోంది. గోవుల కాపరిని కింద పడేసిన ఆ సింహం.. అతని చేతులను నోట్లో పెట్టుకుని వదల్లేదు. స్థానికులు ఆ జంతువును తరిమేందుకు ప్రయత్నించినా.. సఫలం కాలేకపోయారు. పలిటానా తాలూకాలోని గారాజియా గ్రామంలో ఈ ఘటన జరిగింది. బాధితుడిని కాలూభాయ్ పర్మార్‌గా గుర్తించారు.గోవులను మేతకు తీసుకెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలిసింది. బహుశా ఆ సింహాన్ని రెచ్చగొట్టడం వల్ల.. భయంతో అది అటాక్ చేసి ఉంటుందని అటవీశాఖ అధికారి చిరాగ్ అమిన్ తెలిపారు. వన్య ప్రాణులు తిరిగే ప్రాంతంలో దాడి జరిగినట్లు అధికారి పేర్కొన్నారు. భావ్‌నగర్‌లో చికిత్స కోసం పర్మర్‌ను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ వ్యక్తి ప్రమాదం నుంచి బయటపడినట్లు అటవీ శాఖ సిబ్బంది పేర్కొన్నది. తన చేతుల్ని కొరకడానికి ముందు ఆ సింహం తనపై పంజా విసిరినట్లు బాధితుడు చెప్పాడు. గోవులను మేపేందుకు ఉదయమే వెళ్లానని, సింహం ఆ ప్రాంతంలో కూర్చున్నట్లు గమనించామని, కానీ అది సడెన్‌గా అటాక్ చేసిందన్నాడు. దాదాపు అరగంట సేపు తన చేతులను సింహం నోట్లో పెట్టుకున్నట్లు చెప్పాడు. పట్టు వదిలిన తర్వాత అక్కడ నుంచి పరారీ అయినట్లు అతను తెలిపాడు.మరో వ్యక్తిపై కూడా ఆ సింహం దాడి చేయడానికి ప్రయత్నించిందని, కానీ అతను తప్పించుకున్నట్లు చెప్పాడు. ప్రస్తుతం అటవీ శాఖ ఆ సింహన్ని పట్టుకునేందుకు రెస్క్యూ ఆపరేషన్ మొదలుపెట్టింది.

# అమర్‌నాథ్ యాత్రకు భారీగా పోటెత్తిన భక్తులు..

**ఐదు రోజుల్లోనే లక్షమంది దర్శనం**

**న్యూఢిల్లీ -07జూలై (మహాప్రభ )**
ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్రకు భక్తులు భారీగా పోటెత్తారు. యాత్ర ప్రారంభమైన ఐదు రోజుల్లోనే దాదాపు లక్ష మంది భక్తులు గుహలోని మంచు శివలింగాన్ని దర్శించుకున్నట్లు అంచనా. ఈ ఏడాదికి సంబంధించిన అమర్‌నాథ్ యాత్ర ఈ నెల 3న ప్రారంభమైన సంగతి తెలిసిందే. గత ఏడాదితో పోలిస్తే ఈసారి యాత్రకు ఎక్కువ మంది భక్తులు పోటెత్తారు. అయితే, యాత్ర ప్రారంభమైన ఐదు రోజుల తర్వాత మంచులింగం కరిగిపోయిందని ప్రభుత్వం తెలిపింది.అయినప్పటికీ పవిత్ర గుహను సందర్శించే భక్తుల సంఖ్య తగ్గడం లేదు. వేలాది మంది భక్తులు శివనామ స్మరణతో గుహను దర్శించుకుంటున్నారు. ఈ సారి ఐదు రోజుల తర్వాత మంచు శివలింగం



కరిగిపోగా.. గత ఏడాది ఏడు రోజుల వరకు శివలింగం ఉందని అధికారులు వివరించారు. వాతావరణ మార్పులు, భూతాపం, గుహచుట్టూ కాలుష్యం పెరగడం, వీఐపీల తాకిడి ఎక్కువ కావడం, సరిహద్దులో వాతావరణం మారడం వంటి కారణాల వల్ల ఈసారి మంచు లింగం కరిగిపోయిందని అధికారులు అంటున్నారు. గత ఏడాది మొదటి నాలుగు రోజుల్లో 55,000 మంది భక్తులు దర్శించుకోగా.. ఈసారి 86,000 మంది దర్శించుకున్నారు. యాత్ర కోసం భక్తులు భారీ ఎత్తున కాశ్మీర్ చేరుకుంటున్నారు. నిజానికి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్నవారిని మాత్రమే యాత్రకు అనుమతిస్తారు. కానీ, కొందరు రిజిస్ట్రేషన్ లేకుండానే యాత్రకు వస్తున్నారు. దీంతో, ఇక్కడి రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద భారీ క్యూ కనబడుతోంది. వారు అన్ని ఫార్మాలిటీస్ పూర్తిచేసేందుకు, తర్వాత ఆర్ఎఫ్ఐడీ కార్డులు తీసుకునేందుకు కూడా ఎక్కువ సమయం పడుతోంది. రద్దీ అనూహ్య స్థాయిలో పెరగడం వల్ల రవాణా, భద్రత, పాలనాపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని అమర్‌నాథ్ యాత్ర బోర్డు వివరించింది. భక్తులకు అమర్‌నాథ్ యాత్ర బోర్డు అనేక సూచనలు చేస్తోంది. భక్తులు తమ వంతు వచ్చే వరకు సహనంతో ఉండాలని జమ్మూ కాశ్మీర్ ఎల్జీ మనోజ్ సిన్హా కోరారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం భక్తులను అనుమతిస్తారని, ఎక్కువ మంది భక్తులను అనుమతించబోరని ఆయన అన్నారు. భక్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# దేశవ్యాప్తంగా 58 ఇంజనీరింగ్ కాలేజీల మూసివేత..

**-2025-26లోనే అడ్మిషన్లు నిలిపివేత..**
**కారణాలు ఇవే**

**న్యూఢిల్లీ -07జూలై (మహాప్రభ )**
దేశవ్యాప్తంగా గత ఏడాది 58 ఇంజనీరింగ్ కాలేజీలను యాజమాన్యాలు మూసేశాయి. దీనికి సంబంధించి ఆయా కాలేజీలకు ప్రభుత్వం కూడా అనుమతించింది. ఈ విషయాన్ని ఏఐసీటీఈ (ది ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) తాజాగా వెల్లడించింది. ఏఐసీటీఈ అనుమతితో 2025-26లో దేశవ్యాప్తంగా 58 ఇంజనీరింగ్ కాలేజీలు మూసివేశారు. ఈ 58 కాలేజీల్లో మూడు ప్రభుత్వ ఎయిడెడ్ కాలేజీలుకాగా, మిగతావి ప్రైవేటు కాలేజీలు. కాలేజీల మూసివేతకు యాజమాన్యాలు చేసుకున్న దరఖాస్తులతో ఈ అనుమతి లభించింది. దీని ప్రకారం ఈ 58 కాలేజీలు 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఫస్ట్ ఇయర్‌లో కొత్త అడ్మిషన్లు తీసుకోలేదు.కానీ, అప్పటికే కొనసాగుతున్న విద్యార్థులకు సంబంధించి వారి అకమిక్ కోర్సులు పూర్తయ్యే వరకు కాలేజీలు కొనసాగుతాయి. అంటే, సెకండియర్, థర్డ్ లేదా



ఫైనలియర్ చదువుతున్న విద్యార్థుల పూర్తి కోర్సు పూర్తయ్యే వరకు కాలేజీలు పని చేస్తాయి. ఈ విషయంలో విద్యార్థుల భద్రతకు, భవిష్యత్తుకు ఆయా కాలేజీలు గ్యారెంటీ ఇవ్వాల్సిందే. అవసరమైతే విద్యార్థుల్ని మరో కాలేజీకి బదిలీ చేస్తారు. ఈ విషయంలో ఏఐసీటీఈ వారికి అండగా ఉంటుంది. ఆయా కాలేజీల్లో కోర్సులు పూర్తయ్యేలా చూస్తుంది. కొంతకాలంగా కాలేజీల్లో సరైన అడ్మిషన్లు లేకపోవడం, అలాగే, ప్రస్తుతం అకడమిక్ ప్రమాణాలు, మౌలిక వసతుల ప్రమాణాలకు అనుగుణంగా కాలేజీలు నిర్వహించలేనందున వాటిని మూసేస్తున్నట్లు ఆయా కాలేజీల యాజమాన్యాలు తమ అభ్యర్థనల్లో పేర్కొన్నాయి. ఈ ప్రక్రియను ఏఐసీటీఈ.. ప్రగతిశీల మూసివేతగా పేర్కొంది. మరోవైపు 2025-26 విద్యా సంవత్సరంలో దేశవ్యాప్తంగా 950కిపైగా టెక్నికల్, ఇంజనీరింగ్ కోర్సులు రద్దయ్యాయి.జుుబఎ్ఞఅీఅ విద్యార్థులు వీటిపై ఆసక్తి చూపకపోవడం, ప్రాధాన్యతలు మారడం, సరైన సిబ్బంది లేకపోవడం, మౌలిక వసతులు అందుబాటులో లేకపోవడం వంటి కారణాల వల్ల అనేక కోర్సులు ఆగిపోయాయి. రాష్ట్రవ్యాప్తంగా మూసివేతకు గురైన కాలేజీల వివరాలివి. యూపీలో 12, మహారాష్ట్రలో 12, మధ్యప్రదేశ్‌లో 8, తెలంగాణలో 4, పంజాబ్‌లో 4, ఏపీలో 3, రాజస్థాన్‌లో 3, గుజరాత్, కర్ణాటక, తమిళనాడు, హరియాణా, ఒడిశా, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్‌లలో 2 చొప్పున కాలేజీలు, పుదుచ్చేరిలో ఒక కాలేజీని మూసివేశారు. ప్రతి ఏడాది ఇలా పలు కాలేజీలు దేశవ్యాప్తంగా మూసివేతకు గురవుతాయి. ఇక, ఈ ఏడాది ఎన్ని కాలేజీలు ఇలా మూసేయడానికి అనుమతి పొందుతాయో చూడాలి.

# కేతన్ హత్య కేసులో మరో ట్విస్ట్..

**నాలుగు నెలల క్రితమే**
**సియా, చేతన్ వివాహం..!**

**న్యూఢిల్లీ - -07జూలై (మహాప్రభ )**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పుణె బిజినెస్ మ్యాన్ కేతన్ అగర్వాల్ హత్య కేసులో మరో ట్విస్ట్ బయటపడింది. ఈ కేసులో నిందితురాలు సియా , ఆమె ప్రియుడు చేతన్ ను రహస్యంగా పెళ్లి చేసుకున్నట్లు తెలిసింది. దాంతో ఈ కేసు కొత్త మలుపు తిరిగింది. కేతన్‌తో నిశ్చితార్థం జరిగిన తర్వాతే వీరు వివాహం చేసుకున్నట్లు దర్యాప్తులో తేలిందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.కేతన్ అగర్వాల్ తో సియాకు ఈ ఏడాది ఫిబ్రవరిలో నిశ్చితార్థం జరిగింది. నవంబరులో వివాహం జరిపించేందుకు ఇరు కుటుంబాలు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ పెళ్లి ఇష్టం లేని సియా .. ఇంట్లో వాళ్లకు చెప్పకుండా నాలుగు నెలల కిందటే పుణెలోని స్థానిక



రిజిస్ట్రార్ ఆఫీసులో ప్రియుడు చేతన్‌ను పెళ్లి చేసుకుందట. దీనికి ఇద్దరు స్నేహితులు సాక్షి సంతకాలు చేసినట్లు సమాచారం. కేసు దర్యాప్తులో భాగంగా సియా, చేతన్ ఫోన్లలోని వాట్సప్ సంభాషణలను పరిశీలించడంతో ఈ విషయం బయటపడినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. దాంతో పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక వివాహ చట్టం కింద వీరికి వివాహ ధ్రువీకరణ పత్రం జారీ అయ్యిందా అనేది వెరిఫై చేస్తున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. కాగా, ఈ పెళ్లి ఫొటోలను సియా తన ప్రైవేట్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిందట. అయితే ఆ తర్వాత వాటిని డిలీట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. సాంకేతిక బృందాల సాయంతో ఆ ఫొటోలను రిట్రీవ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. జూన్ 18న కేతన్ అగర్వాల్ లోయలోపడి ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. పుణెలోని చారిత్రక లోహగఢ్ కోట వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. తొలుత ప్రమాదవశాత్తూ జరిగిన ఘటనగా పోలీసులు భావించగా ఆ తర్వాత దాన్ని హత్యగా తేల్చారు. ప్రియుడితో కలిసి సియానే ఈ దారుణానికి పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు వీరిని కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు.

# ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌కు తప్పిన ప్రమాదం..

**- ఆయన బసచేసిన**
**హోటల్ దగ్గర భారీ పేలుళ్లు**

**న్యూఢిల్లీ - -07జూలై (మహాప్రభ )**
సిరియా పర్యటన లో ఉన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌కు పెను ప్రమాదం తప్పింది. రాజధాని డమస్కస్‌లో ఆయన బసచేసిన హోటల్ సమీపంలో మంగళవారం వరుస పేలుళ్లు సంభవించాయి. అయితే ఈ ఘటనలో మాక్రాన్ సురక్షితంగా ఉన్నారని, పేలుళ్ల తర్వాత కూడా ఆయన తన పర్యటనను యథావిధిగా కొనసాగించారని ఫ్రాన్స్ అధ్యక్ష భవనం ప్రకటించింది.రాయిటర్స్ కథనం ప్రకారం.. డమస్కస్‌లోని మాక్రాన్ బస చేసిన హోటల్‌కు సమీపంలో ఈ బాంబు పేలుళ్లు జరిగాయి. ఈ ఘటనను సిరియా భద్రతా వర్గాలు ధ్రువీకరించాయి. పేలుళ్ల అనంతరం అధికారులు



వెంటనే అప్రమత్తమై ఆ ప్రాంతానికి వెళ్లే రహదారులను మూసివేసి భద్రతను కట్టుదిట్టంచేశారు. సంఘటనా స్థలం నుంచి పొగలు వస్తున్నట్లు రాయిటర్స్ ప్రతినిధి ఒకరు తెలిపారు. పేలుళ్లు జరిగిన సమయంలో మాక్రాన్ తన కాన్వాయ్‌లో వేరే కార్యక్రమానికి వెళుతున్నారని, ఆయనకు పేలుళ్ల శబ్దం కూడా వినిపించలేదని ఫ్రాన్స్ అధ్యక్ష కార్యాలయం స్పష్టంచేసింది. మాక్రాన్‌తో పాటు ఉన్న రాయిటర్స్ జర్నలిస్ట్ కూడా ఈ విషయాన్ని నిర్ధారించారు. ఈ ఘటన జరిగినప్పటికీ మాక్రాన్ ముందుగా నిర్ణయించుకున్న షెడ్యూల్ ప్రకారం సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్-షరాతో అధ్యక్ష భవనంలో సమావేశమయ్యారు. 2024లో బషర్ అల్-అస్సాద్ ప్రభుత్వాన్ని కూలదోసిన తర్వాత, ఒక యూరోపియన్ యూనియన్ దేశాధినేత సిరియాలో పర్యటించడం ఇదే తొలిసారి. అల్-షరా నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పటికీ దేశంలో భద్రతాపరమైన సవాళ్లు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మాక్రాన్ పర్యటన సందర్భంగా జరిగిన ఈ పేలుళ్లు అక్కడి ఉద్రిక్త పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. అయితే ఈ దాడికి ఇప్పటివరకు ఏ సంస్థ బాధ్యత తీసుకోలేదు.

## మన బంధానికి పునాది రామాయణ, మహాభారతాలే

మొదటి తరువాయి

విడదీయలేదని, అది ఎప్పటికీ రెండు దేశాల అనుబంధానికి వారధిగా నిలిచిందని చెప్పారు. ఇండోనేసియా పార్లమెంట్ సభ్యుల్ని ఉద్దేశించి మాట్లాడిన మోదీ- ప్రబోవో సుబియాంటోతో జరిగిన చర్చలు ఇరు దేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని చెప్పారు. 2018లోనే ప్రారంభమైన ఈ భాగస్వామ్యం ఇప్పుడు అభివృద్ధి, భద్రత, సాంకేతికత, విద్య, సంస్కృతి వంటి ఎన్నో రంగాలకు విస్తరించిందన్నారు. ఈ సందర్భంగానే రామాయణం, మహాభారతం రెండు దేశాల బంధానికి పునాది అని వ్యాఖ్యానించారు మోదీ. 'భారత్- ఇండోనేసియాను కేవలం సముద్రం మాత్రమే కలపలేదు. మనకు ఉమ్మడి చరిత్ర ఉంది. రామాయణం, మహాభారతం, నలందా విజ్ఞాన సంపద మన బంధానికి పునాది. వయాంగ్ కళారూపం, నృత్యం, సంగీతం, బోరోబుదూర్, ప్రంబనన్ వంటి అద్భుత కట్టడాలు మన సాంస్కృతిక అనుబంధానికి నిదర్శనం. ఇండోనేసియా జాతీయ చిహ్నమైన గరుడ, బాలి యాత్రా ఉత్సవం కూడా మన మధ్య ఉన్న బంధాన్ని గుర్తు చేస్తాయి' అని మోదీ పేర్కొన్నారు.

క్రుపుక్, పాపడ్- ఏది క్రిస్పీగా ఉంటుంది?

మోదీ ప్రసంగంలో ఆహార సంస్కృతి గురించి కూడా ప్రస్తావించారు. 'ఇండోనేసియా క్రుపుక్ లేదా మన పాపడ్ (అప్పడం) ఏది ఎక్కువగా కరకరలాడుతుంది (క్రిస్పీ) అంటే చెప్పడం కష్టం. కానీ మసాలాలు, బుంబు (సుగంధ ద్రవ్యాలు) మాత్రం రెండు దేశాల జీవితాల్లో అంతర్భాగంగా మారిపోయాయి' అని వ్యాఖ్యానించారు. భారత రాజధాని, ఇండోనేసియా రాజధాని మధ్య వేల కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికీ సముద్ర మార్గంలో కేవలం 150 కిలోమీటర్ల దూరమే ఉందని మోదీ గుర్తు చేశారు. చాలా దేశాలకు సముద్రమే సరిహద్దు అని, కానీ భారత్- ఇండోనేసియా మధ్య సముద్రం ఎప్పుడూ విభజనకు చిహ్నం కాదన్నారు. అదే మనల్ని కలిపే వంతెన అని, అదే మన భవిష్యత్తుకు కేంద్ర బిందువు అన్నారు ప్రధాని.


'ఇరు దేశాల బంధాన్ని కొత్త శిఖరాలకు చేరుద్దాం'

'ఇండియా, ఇండోనేసియా.. ఇండియన్ ఓషియన్ (హిందూ మహాసముద్రం)- ఈ పేర్లే మన మధ్య ఉన్న గాఢమైన చారిత్రక బంధానికి సాక్ష్యం. వేల సంవత్సరాలుగా మన నౌకాశ్రయాలు ప్రపంచాన్ని అనుసంధానించాయి. మన నౌకలు వాణిజ్యంతో పాటు సంస్కృతిని కూడా ప్రపంచ నలుమూలలకు చేర్చాయి. సముద్ర సంబంధాల ద్వారా భవిష్యత్తులో అపార అవకాశాలు ఉన్నాయి. ఈ విశాలమైన మహాసముద్రాన్ని స్ఫూర్తిని తీసుకొని భారత్- ఇండోనేసియా సంబంధాల్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్దాం' అని పిలుపునిచ్చారు. ఇక భారత్ ఎప్పుడూ విస్తరణ వాదాన్ని అనుసరించలేదని, అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుందని ప్రధాని స్పష్టం చేశారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' అనే సిద్ధాంతంతో అందరి భాగస్వామ్యంతో అందరి అభివృద్ధి 'భారత్ లక్ష్యం' అనే సందేశంతో నేను మీ ముందుకు వచ్చాను" అని మోదీ పేర్కొన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వానికి ఆసియాన్ (ఆసియాన్) కీలక పాత్రకు భారత్ ఎప్పుడూ ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిందని మోదీ స్పష్టం చేశారు.

## బ్యాట్లెత్తిసిన భారత్..

**125 రన్స్ తేడాతో అతి పెద్ద పరాజయం**

**మూడో టీ20లో ఇంగ్లండ్ ఘన విజయం**



నాటింగ్‌హమ్

టీ20 వరల్డ్‌కప్ నెగ్గిన తర్వాత కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో భారత్ చెత్తాటతో నిరాశపరుస్తోంది. ఐర్లాండ్ చేతిలో వైట్‌వాష్ అయిన తర్వాత ఇంగ్లండ్ గడ్డపై అడుగుపెట్టిన అయ్యర్‌సేన వరుసగా రెండో ఓటమి ఖాతాలో వేసుకుంది. గత పోరులో బౌలింగ్‌లో ఫెయిలైన భారత్ ఈసారి పేలవ బ్యాటింగ్‌తో అతి పెద్ద పరాజయంతో తలదించుకుంది. మంగళవారం రాత్రి జరిగిన మూడో టీ20లో 125రన్స్ తేడాతో ఓడింది. షార్ట్ ఫార్మాట్‌లో పరుగుల పరంగా భారత్‌కు ఇదే అతి పెద్ద ఓటమి. 2019లో వెల్లింగ్టన్‌లో న్యూజిలాండ్ చేతిలో 80 రన్స్ తేడాతో ఓడిన మెన్ ఇన్ బ్లూ ఇప్పుడు మరింత చెత్త రికార్డు ఖాతాలో వేసుకుంది.ఇంగ్లండ్ ఇచ్చిన 202 పరుగుల లక్ష్య ఛేదనలో టీమిండియా 11.4 ఓవర్లలో 76 రన్స్‌కే కుప్పకూలింది. జోష్ టంగ్ (4/28), జోఫ్రా ఆర్చర్ (3/29) పేస్ ధాటికి టాప్, మిడిలార్డర్ కుదేలైంది. ఓపెనర్లు అభిషేక్ (10), సూర్యవంశీ (13)తో పాటు ఇషాన్ (13), కెప్టెన్ అయ్యర్ (5), అక్షర్ (10), తిలక్ (3), శివం దూబే (2) పెవిలియన్‌కు క్యూకట్టడంతో జట్టుకు ఘోర పరాభవంతప్పలేదు. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లిష్ టీమ్ 20 ఓవర్లకు 201/7 స్కోరు చేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (44 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 70), ఆల్‌రౌండర్ సామ్ కరన్ (41 నాటౌట్), జోస్ బట్లర్ (36) మెరుపులు మెరిపించారు. భారత బౌలర్లలో ప్రిన్స్, హర్షిత్ చెరో రెండు వికెట్లు తీశారు. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ 2-0తో ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య నాలుగో టీ20 గురువారం జరుగుతుంది.

## కేసీఆర్ కుటుంబం వేల కోట్ల అవినీతి

మొదటి తరువాయి

ఏమి చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

వరదలొచ్చే పరిస్థితుల్లో సముద్రంలోకి నీటిని వదులుతున్నారంటూ కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలు ఆయన అనుభవరాహిత్యానికి నిదర్శనమని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతితో ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని, ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునాదుల నాణ్యతపై తీవ్ర అనుమానాలు ఉన్నాయని, వాటిలో లోపాలను గుర్తించిన తర్వాత కూడా పంపులు ఆన్ చేయాలని కోరడం బాధ్యతారాహిత్యమని అన్నారు. సంబంధిత సాంకేతిక సంస్థల అనుమతులు లేకుండా బ్యారేజీలను నిర్వహించడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమేనని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏ బ్యారేజీల పునాదులు, పైపింగ్ వ్యవస్థలో లోపాలను గుర్తించిందని, వాటిని పూర్తిగా సరిచేయకుండా నీటిని నిల్వ చేయడం అశాస్త్రీయమే కాక ప్రమాదకరమని పేర్కొన్నారు. త్వరలో సాంకేతిక పరీక్షల అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. ప్రజల నీటి సెంటిమెంటును అడ్డం పెట్టుకుని అశాస్త్రీయంగా ప్రాజెక్టు నిర్మించి, అది ఉపయోగపడకుండా చేసిన బాధ్యత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో జరిగిన అక్రమాలపై కేటీఆర్ ముందుగా పశ్చాత్తాపం వ్యక్తంచేయాలని, లేకపోతే ప్రజలు బీఆర్ఎస్ నేతలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## వయనాడ్‌లో బీభత్సం..

మొదటి తరువాయి

ఫైర్, రెస్క్యూ బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు ప్రారంభించాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ ఘటనపై కేరళ సీఎం వీడీ సతీషన్ కూడా స్పందించారు. వయనాడ్ జిల్లా అధికారులతో మాట్లాడారు. తక్షణమే సహాయక చర్యలు ప్రారంభించి బాధితుల్ని కాపాడాలని, వ్యవస్థల్ని సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సహాయక చర్యల్ని పర్యవేక్షించాల్సిందిగా మంత్రులు ఏపీ అనిల్ కుమార్, టీ సిద్దిఖ్‌లను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఇక్కడ టన్నెల్ నిర్మాణ పనుల్ని సోమవారం నుంచే నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో గడిచిన 24 గంటల్లో 265 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షాల కారణంగానే ఈ కొండచరియలు విరిగిపడి ఉంటాయని అధికారులు భావిస్తున్నారు. ఘటనా స్థలం వద్ద ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రెస్క్యూ ఆపరేషన్స్ రాకముందే స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు ఆరుగురిని రక్షించారు. ఈ ఘటనలో ముగ్గురు మరణించగా, మిగిలిన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మరోవైపు ఈ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటం వల్ల పలు వాహనాలు కూడా దెబ్బతిన్నాయి. భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటం వల్ల స్తానికంగా నివసించే వారి భద్రత విషయంలో అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇండ్లకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. పోలీసులతోపాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాళ?ంటున్నాయి.

## కాళేశ్వరంపై ప్రభుత్వానికి దురుద్దేశం లేదు

మొదటి తరువాయి

రాత్రింబవళ్లు అక్కడే ఉండి పూర్తి చేసేవాళ్లం. నిజంగా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో అసహనంగా ఉన్నాం...' అని సీఎం వివరణ ఇచ్చారు. కాళేశ్వరంపై చేసిన రూ.97 వేల కోట్ల అప్పులో ఇప్పటి వరకు 33,574.11 కోట్లు తిరిగి చెల్లించామని చెప్పారు. 30 నెలల్లో తమ ప్రభుత్వం 1.80 లక్ష?ల కోట్లు అప్పుచేయగా, రూ.2.08లక్ష?ల కోట్లను తిరిగి చెల్లించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వారి హయాంలో చేసిన రూ.8లక్ష?ల కోట్ల అప్పును వారసత్వంగా ప్రజా ప్రభుత్వానికి అప్పగించిందని గుర్తుచేశారు. అయినా వారు ప్రవేశపెట్టిన ఏ ఒక్క పథకాన్ని ఆపలేదన్నారు. షాదిముబారక్, కళ్యాణలక్ష్మి, రైతు భరోసాతో పాటు పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ మొదలగు కొత్త పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

కమీషన్ల కోసమే రీ డిజైనింగ్

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు రూ.38 వేల కోట్లతో ప్రతిపాదించిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కమీషన్ల కోసమే కేసీఆర్ రీ డిజైన్ చేసి రూ.81 వేల కోట్లకు పెంచారని ఆరోపించారు. ఆ తర్వాత ప్రాజెక్టు అంచనా రూ.1.47 లక్షల కోట్లకు పెరిగిందంటూ 'కాగ్' నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు. దీనిపై ఏర్పాటు చేసిన రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ మేడిగడ్డ బ్యారేజ్ నిర్మించినా నిలబడదంటూ నివేదికనిచ్చిందని గుర్తు చేశారు. ఆ




నివేదికను తుంగలో తొక్కి వాప్కోస్ ద్వారా తనకు అనుకూలంగా నివేదిక ఇప్పించుకున్నారని విమర్శించారు. "కాళేశ్వరం ప్రాజెక్టు తన బ్రెయిన్ చైల్డ్ అని కేసీఆర్ చెప్పారు. ప్రారంభించిన ఏడాదిలోనే నిర్మాణ లోపాలు బయటపడ్డాయి. మేడిగడ్డ వద్ద సీసీ బ్లాకులను సరి చేయాలని ఈఈ రమణారెడ్డి 2020లో రాసిన లేఖను పట్టించుకోలేదన్నారు. ప్రాజెక్టు నిర్మాణ సంస్థ మరమ్మతులు చేపట్టలేదని చెప్పారు. గోదావరి వరదకు 2022లో కన్నెపల్లి పంపుహౌస్‌లు మునిగాయి. పట్టించుకోకపోవడం వల్ల 2023లో కాళేశ్వరం పిల్లర్లు కూలాయి. బ్యారేజీల నిర్మాణానికి ముందు భూ పరీక్షలు చేయలేదు. ఇసుకమేటలపై నిర్మించడం వల్ల నిల్వ చేసిన నీటి ఒత్తిడికి బ్యారేజీ కుంగింది. నాలుగు పిల్లర్లు కుంగిపోతే ఏమవుతుందని కేసీఆర్ అంటున్నారు. గోదావరి జలాల ఎత్తిపోతలకు మేడిగడ్డ బ్యారేజీ వెన్నుపూస లాంటింది.వెన్నుపూస దెబ్బతింటే చేసేదేమీ లేదు.. నీళ్లు అలా వస్తే.. ఇలా పోతాయి. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి మూడేండ్లలో కట్టిన కాళేశ్వరం కూలింది. వారం రోజులపాటు తమకు ప్రాజెక్టును అప్పగిస్తే నీరు నింపుతానని అంటున్నారు. మిడిమిడి జ్ఞానం ఉన్నవారిని పంపితే ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. నాణ్యత లోపం వల్ల కాళేశ్వరం కూలిందని ఎన్డీఎస్ఏ చెప్పింది. ఎవరెన్ని విమర్శలు చేసినా మేం మాత్రం గతంలో జరిగిన తప్పిదాలు చేయకుండా నిపుణుల సలహా మేరకే ముందుకెళ్తాం...' అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎల్‌నినో పేరు చెప్పి ఉత్తర తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ తప్పుదోవ పట్టిస్తున్నదని సీఎం విమర్శించారు. ఎల్‌నినో వల్ల వర్షాలే రాకపోతే.. వరదలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ఉద్యమం పేరుతో ప్రజలను మభ్యపెట్టి బీఆర్ఎస్ నేతలు అధికారంలోకి వచ్చారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ముందున్న కోదండరామ్, ప్రొఫెసర్ యాదగిరి వంటి వారిని దగ్గరకు రానివ్వలేదని గుర్తు చేశారు. 'తాటిచెట్టులా పెరిగితే సరిపోదు.. తలకాయలో గుజ్జు ఉండాలి. నీటిని ఎలా ఒడిసిపట్టాలో తెలియని వారు నీతులు చెబుతున్నారు. కేవలం కమీషన్ల కోసమే ఈ ప్రాజెక్టును నిర్మించారు. కేసీఆర్‌ది ఆర్థిక ఉగ్రవాద కుటుంబం. ?నీరు నింపడం సాధ్యం కాదని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

## మీ సీఎం ఏం చేయాలో సుప్రీంకోర్టు చెప్పాలా'.

**-తమిళనాడులో ప్రతిపక్ష డీఎంకేపై సుప్రీంకోర్టు ఫైర్**
**-రాజకీయ విభేదాలకు కోర్టును వేదిక చేయొద్దని హితవు**
**-సీఎం పర్యటనలపై ఆంక్షల వాదనను తప్పుబట్టిన ధర్మాసనం**
**-పిటిషన్‌ను ఉపసంహరించుకున్న డీఎంకే**
**-కరూర్ తొక్కిసలాట కేసులో కొనసాగుతున్న సీబీఐ దర్యాప్తు**

న్యూఢిల్లీ

తమిళనాడు లో ప్రతిపక్ష పార్టీ డీఎంకే పై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. ముఖ్యమంత్రి విజయ్ పర్యటనలు, ప్రసంగాలపై ఆంక్షలు విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం.. రాజకీయ విభేదాలను పరిష్కరించుకోవడానికి సుప్రీంకోర్టును వేదికగా మార్చవద్దని స్పష్టంచేసింది. ఈ వ్యాఖ్యలతో డీఎంకే వెనక్కి తగ్గి తన పిటిషన్‌ను ఉపసంహరించుకుంది.కరూర్ తొక్కిసలాట కేసులో సీబీఐ దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో ముఖ్యమంత్రి విజయ్ జూలై 10న అక్కడ




పర్యటించనున్నారని డీఎంకే కోర్టు దృష్టికి తీసుకొచ్చింది. మృతుల కుటుంబాలకు ఉద్యోగ నియామక పత్రాలు, ఆర్థిక సాయం అందించే కార్యక్రమం దర్యాప్తులో ఉన్న సాక్షులపై ప్రభావం చూపే అవకాశం ఉందని వాదించింది. అంతేకాదు టీవీకే నేత ఆదవ్ అర్జున చేసిన వ్యాఖ్యలపైనా అభ్యంతరం వ్యక్తంచేసింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రసంగాలు, పర్యటనలపై ఆదేశాలు ఇవ్వాలని కోరింది. అయితే ఈ వాదనలను సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. 'ముఖ్యమంత్రి ఏం చేయాలో కూడా సుప్రీంకోర్టే చెప్పాలా..? ఆయన ఈ కేసులో నిందితుడు కాదు. స్వేచ్ఛగా మాట్లాడే హక్కుపైనా ఆంక్షలు కోరుతున్నారా..? రాజకీయ ప్రత్యర్థుల వ్యాఖ్యలపై ఈ కోర్టు ఎలా ఆదేశాలు ఇస్తుంది..?' అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. దాంతో డీఎంకే తన పిటిషన్‌ను వెనక్కి తీసుకునేందుకు అనుమతి కోరగా కోర్టు అంగీకరించింది. కాగా గత ఏడాది సెప్టెంబర్‌లో కరూర్‌లో విజయ్ ఎన్నికల ప్రచార సభ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. తొక్కిసలాటకు టీవీకే కార్యకర్తల నిర్లక్ష్యమే కారణమని డీఎంకే ఆరోపిస్తుండగా, ఇదంతా డీఎంకే రాజకీయ కుట్రేనని విజయ్, టీవీకే నేతలు ఆరోపిస్తున్నారు.


## ఒప్పందం కుదరాలి- లేదంటే యుద్ధమే

**-ఇరాన్‌పై ట్రంప్ కీలక వ్యాఖ్యలు**
**-చర్చలకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని ట్రంప్ వ్యాఖ్యలు**
**-అవసరమైతే గంటల వ్యవధిలో కీలక మౌలిక వసతులను ధ్వంసం చేయగలమని హెచ్చరిక**

న్యూఢిల్లీ

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో తమకు రెండు మార్గాలే ఉన్నాయని, ఒకటి పరస్పర ఒప్పందానికి రావడం, లేదంటే తమ లక్ష్యాన్ని పూర్తి చేయడమేనని స్పష్టం చేశారు. తాము తలచుకుంటే ఇరాన్ కీలక మౌలిక సదుపాయాలను దెబ్బతీసే సామర్థ్యం అమెరికాకు ఉందని అన్నారు. అయితే సైనిక చర్యల కంటే చర్చల ద్వారానే సమస్యకు పరిష్కారం లభించాలని తాను కోరుకుంటున్నానని వెల్లడించారు. మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

'మేం ఏదోక విధంగా గెలుస్తాం. ఇరాన్‌తో ఒప్పందం కుదుర్చుకుంటాం లేదా మా పనిని పూర్తిచేస్తాం. సైనిక చర్యల వల్ల కోట్లాది మంది ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో చర్చలకే ప్రాధాన్యం ఇస్తున్నాం. సుమారు 9.1 కోట్ల మంది ప్రజలపై ప్రభావం పడాలని నేను కోరుకోవడం లేదు. అందుకే ఒక ఒప్పందం చేసుకోవడానికే ఇష్టపడ్డా. మనం గంట వ్యవధిలోనే వారి వంతెనలను కూల్చేయగలం. విద్యుత్ సరఫరా వ్యవస్థను పూర్తిగా నిలిపివేయగలం. వారు నిర్మించిన భారీ ఆధునిక విద్యుత్ కేంద్రాలన్నింటినీ కొన్ని గంటల్లోనే నిర్వీర్యం చేయగలం. ప్రతీ ప్లాంట్ మాయమైపోతుంది. ఆ విషయం ఋుతీఅవనిఅ కూడా తెలుసు' అని ట్రంప్




పేర్కొన్నారు. ఇరాన్ ఒకప్పుడు ఆర్థికంగా బలంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికా నుంచి తమకు ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదని కూడా ఆయన స్పష్టం చేశారు.

గతంలో ఇరాన్ నాయకత్వంపై వ్యాఖ్యలు ఇటీవల కూడా ఇరాన్ నాయకత్వంపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు పలువురు కీలక నాయకులు ఒకేచోట చేరిన విషయాన్ని ప్రస్తావించారు. తాము కోరుకుంటే ఒకే దాడిలో వారందరినీ లక్ష్యంగా చేసుకునే సామర్థ్యం అమెరికాకు ఉందని చెప్పారు. అయితే అలాంటి చర్యకు దిగలేదని, ఎందుకంటే చర్చలు జరిపేందుకు నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. సైనిక శక్తి ఉన్నప్పటికీ దౌత్యపరమైన చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించాలని అమెరికా భావిస్తోందని ఆయన సంకేతాలు ఇచ్చారు.

ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఆర్మేనియాలోని ఇరాన్ రాయబార కార్యాలయం సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ అమెరికాపై తీవ్ర విమర్శలు చేసింది. ఖమేనీ మరణంతో ఇరాన్ ప్రజలు అనుభవిస్తున్న బాధను అమెరికా ఎప్పటికీ అర్థం చేసుకోలేదని పేర్కొంది. అమెరికాకు నాగరికత, చరిత్ర, గౌరవం లేదని తెలిపింది. వ్యక్తులను చంపవచ్చు కానీ వారి ఆశయాలను కాదని పేర్కొంది. ఖమేనీని హతమార్చినప్పటికీ ఆయన ఆలోచనాలను అంతమొందించలేరని చెప్పింది. సెంట్ సీసాను పగలగొట్టవచ్చు కానీ దాని పరిమళాన్ని ఆపలేరని ఇరాన్ రాయబార కార్యాలయం తన ప్రకటనలో పేర్కొంది. ఖమేనీ అంతిమయాత్ర ఇదిలా ఉండగా, ఆయతుల్లా అలీ ఖమేనీ భౌతికకాయాన్ని ఇరాన్‌లోని ఖోమ్ నగరానికి తరలించారు. ప్రభుత్వ టెలివిజన్ ప్రసారం చేసిన దృశ్యాల ప్రకారం హెలికాప్టర్ ద్వారా జమ్‌కరాన్ మసీదుకు ఆయన మృతదేహాన్ని తీసుకువచ్చారు. అంతిమయాత్ర మంగళవారం ఖోమ్‌లో కొనసాగనుండగా, అనంతరం ఇరాక్‌లోని పవిత్ర నగరాలైన నజఫ్, కర్బలా ప్రాంతాలకు తరలించనున్నారు. తర్వాత గురువారం ఇరాన్‌లోని మషద్ నగరంలో అలీ ఖమేనీ భౌతికకాయాన్ని ఖననం చేయనున్నారు. కాగా, ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన వైమానిక దాడిలో అలీ ఖమేనీ చనిపోయారు. అనంతరం సుదీర్ఘ కాలం పాటు పశ్చిమాసియాలో యుద్ధం కొనసాగడం వల్ల ఖమేనీ అంత్యక్రియలు చాలా కాలం ఆలస్యం అయ్యాయి. అయితే, ఖమేనీ అంత్యక్రియల్లో ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ పాల్గొనలేదు. మొజ్తబా ఖమేనీని హత్యా చేస్తామని ఇజ్రాయెల్ బెదిరిస్తున్న నేపథ్యంలో భద్రతాపరమైన కారణాలతో తన తండ్రి అంత్యక్రియలకు మొజ్తబా హాజరుకాలేదు.

## వీబీ గ్రామ్‌జీ రాష్ట్ర బడ్జెట్ రూ.6,311 కోట్లు

మొదటి తరువాయి

నూతన విధానాలు, మార్గదర్శకాలపై సర్పంచులు, కార్యదర్శులు, ఇంజినీర్లు, సంబంధిత శాఖల అధికారులకు జులై 8 నుంచి 10 వరకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో మాస్టర్ రిసోర్స్ పర్సన్ల శిక్షణ పూర్తయిందనీ, అదే తరహాలో జిల్లాల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులుకు శిక్షణలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

శిక్షణను గైర్హాజరయ్యే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. 16వ ఆర్థిక సంఘం నిధులను కేంద్ర మార్గదర్శకాల ప్రకారమే ఖర్చు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, పచ్చదనం, ప్రజా మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన వంటి అంశాల్లో లక్ష్య సాధన దిశగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఇప్పటికే ఆమోదం పొందిన గ్రామపంచాయతీ, మహిళా, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎల్-నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణ పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంటకుంట, ప్రతి గ్రామానికి ఊటకుంటతో పాటు బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 1,000 కొత్త వ్యవసాయ బావుల తవ్వకానికి కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. గ్రామపంచాయతీలు స్వయం సమృద్ధిగా ఎదగాలంటే స్వంత ఆదాయ వనరుల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్, కమిషనర్ దివ్య దేవరాజన్, ప్రత్యేక కమిషనర్ శ్రీలక్ష్మి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గురుకులాలు, హాస్టళ్లలో క్లీన్ అండ్ గ్రీన్

మొదటి తరువాయి

అధికారులు (డీబీసీడబ్ల్యూఓలు) క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు తరచూ గురుకులాలు, హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని సూచించారు. స్టడీ సర్కిల్స్‌లో మరింత నాణ్యత పెంపొందించేందుకు, సివిల్స్‌తో పాటు వృత్తి శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఢిల్లీ, అహ్మదాబాద్ వంటి ఇతర రాష్ట్రాల్లో విజయవంతంగా అమలవుతున్న స్టడీ సర్కిల్స్ విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జులై 16 నుంచి హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న కులవృత్తుల మేళాలో అన్ని కులాల సాంప్రదాయ వృత్తిదారులకు సమాన అవకాశాలు కల్పించాలని సూచించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే కుట్టు మిషన్ పథకం అమలు కోసం సమగ్ర విధి విధానాలను రూపొందించాలని ఆదేశించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి ఉపాధి అవకాశాలను పెంచాలని, ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్స్‌పై సమగ్ర అధ్యయనం చేసి అమలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఐఐటీలు, ఐఐఎంలలో సీట్లు సాధించిన గురుకుల విద్యార్థులకు అందించే ల్యాప్‌టాప్‌ల పంపిణీపై సమగ్ర నివేదిక సమర్పించాలని మంత్రి ఆదేశించారు. బీసీ సంక్షేమ శాఖ కమిషనర్, గురుకులాల కార్యదర్శి ఆకస్మికంగా గురుకులాలు, హాస్టళ్లను తనిఖీ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన సౌకర్యాలు అందుతున్నాయో లేదో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కాటమయ్య రక్షణ కవచాల శిక్షణ పూర్తి చేసుకొని కిట్లు అందని జిల్లాల్లో వెంటనే పంపిణీ పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమాయాదేవి, గురుకులాల కార్యదర్శి సైదులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, ఆలోక్ కుమార్, మామిడి హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే మహాప్రభ

## ప్రత్యేక సమగ్ర సవరణ దరఖాస్తులను

# తప్పులు లేకుండా నింపాలి.

### -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



**మెదక్ జిల్లా -07జూలై (మహాప్రభ )**
మెదక్ జిల్లాలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (యస్ ఐ ఆర్ ) కార్యక్రమం పురోగతిపై మంగళవారం జిల్లా అధికారుల ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, జిల్లాలోని 34-మెదక్ , 37-నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం 586 మంది బూత్ లెవల్ అధికారులు నియమించబడగా, వారందరికీ శిక్షణ పూర్తయిందని తెలిపారు.
జిల్లాలోని మొత్తం 4,53,140 మంది ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారమ్‌లు పూర్తిగా డౌన్‌లోడ్ చేసి పంపిణీ ప్రక్రియ చేపట్టినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 4,38,409 ఫారమ్‌లు (96.75 శాతం) పంపిణీ చేయగా, 45,663 ఫారమ్‌లు (10.08 శాతం) డిజిటలైజ్ చేయబడ్డాయని తెలిపారు. ఇప్పటివరకు 21,092 మంది ఓటర్లు స్వయంగా వివరాలను నమోదు చేసుకోగా, 23,217 మంది (ప్రొగేనీ మ్యాపింగ్ )ద్వారా వివరాలను సమర్పించారు. కేవలం 580 కేసుల్లో మాత్రమే పెండింగ్లో ఉందని అధికారులు తెలిపారు. అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ఇంకా ఎన్యూమరేషన్ ఫారమ్‌లు సమర్పించని అర్హులైన ఓటర్లు వెంటనే తమ పరిధిలోని బి యల్ ఓ ను సంప్రదించి ఫారమ్‌లు పూర్తి చేసి అందజేయాలని కోరారు. సరైన వివరాలతో ఫారమ్‌లు సమర్పించడం ద్వారా ఓటరు జాబితా మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందుతుందని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణతో ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్లకు అవసరమైన సహాయం అందిస్తోందని, ప్రజలందరూ ఈ కార్యక్రమానికి సహకరించి తమ ఓటు హక్కును పరిరక్షించు కోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, ఎలక్షన్ సూపరిండెంట్ గఫార్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, ఎరువులు, రసాయన మందులు

# విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### - ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ





**సిద్ధిపేట జూలై 7,(మహాప్రభ)**
సిద్ధిపేట నియోజకవర్గంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే డీలర్లు, దుకాణదారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిద్ధిపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ హెచ్చరించారు. నేడు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి విత్తనాలు, ఎరువులు, రసాయన మందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, లైసెన్సులు, బిల్లులు, నిల్వలు, గడువు తేదీలు, ధరల జాబితాలు మరియు నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు నకిలీ లేదా నాణ్యతలేని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయించడం తీవ్రమైన నేరమని అన్నారు. ప్రతి విక్రయం తప్పనిసరిగా బిల్లుతోనే జరగాలని, ప్రభుత్వ నిబంధనలను ప్రతి వ్యాపారి కచ్చితంగా పాటించాలని సూచించారు. రైతులు కూడా కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, ఏవైనా అనుమానాలు లేదా అక్రమాలు కనిపిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. రైతుల ప్రయోజనాలను కాపాడడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, వ్యవసాయ రంగంలో పారదర్శకతకు భంగం కలిగించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అధికారి చూా నరేష్. ఆత్మ కమిటీ డైరెక్టర్ లు అంజిరెడ్డి. జనార్ధన్. సంతోష. శ్రీనివాస్ రెడ్డి. రాములు. అంజిరెడ్డి. అజ్మత్. నవీన్. వంశీ. తదితరులు పాల్గొన్నారు.

# రంగాయపల్లిలో తీవ్ర ఉద్రిక్తత

**-ఎంఎస్ అగర్వాల్ స్టీల్ కంపెనీ విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణలో ఉద్రిక్త పరిస్థితులు**
**-బీఆర్ఎస్ నేతల అరెస్టులు..**
**-గ్రామస్తుల ఆందోళన ప్రజా సమస్యలు ప్రశ్నిస్తే అరెస్టులా?**
**-పద్మా దేవేందర్ రెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి ఆగ్రహం**





**మెదక్/మనోహరాబాద్, జూలై 7 (మహా ప్రభ)**
మనోహరాబాద్ మండల పరిధిలోని రంగాయపల్లి-- చెట్ల గౌరారం గ్రామాల సమీపంలోని ఎంఎస్ అగర్వాల్ స్టీల్ కంపెనీ విస్తరణకు సంబంధించి అధికారులు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా మంగళవారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కంపెనీ విస్తరణను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, పార్టీ నాయకులు బసవన్నగారి సత్యనారాయణ గౌడ్, కాశిరెడ్డితో పాటు పలువురు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని శంకరంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనతో గ్రామాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అరెస్టులను ఖండించిన పద్మా దేవేందర్ రెడ్డి సమాచారం తెలుసుకున్న వెంటనే మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని వంటేరు ప్రతాప్ రెడ్డి, గ్రామస్తులకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పోలీసుల నిర్బంధంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు. ప్రజల అభిప్రాయాలను అణచివేస్తూ పోలీసు బలగాల మధ్య అభిప్రాయ సేకరణ నిర్వహించడం దుర్మార్గమని, ప్రభుత్వం కంపెనీ విస్తరణకు వత్తాసు పలుకుతోందని ఆరోపించారు. ఎంఎస్ అగర్వాల్ కంపెనీని వెంటనే అక్కడి నుంచి తొలగించాలని ఆమె డిమాండ్ చేశారు. "ఇది ప్రజాభిప్రాయ సేకరణ కాదు" ఈరోజు నిర్వహించిన కార్యక్రమం అసలు ప్రజాభిప్రాయ సేకరణ కాదని, ప్రజలను నిర్బంధించి, గ్రామస్తులకు అవకాశం ఇవ్వకుండా నిర్వహించిన ప్రక్రియ మాత్రమేనని పద్మా దేవేందర్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యానికి స్థానం ఉందా అని ప్రశ్నించారు.

**కాలుష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు -- వంటేరు ప్రతాప్ రెడ్డి**
బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, ఎంఎస్ అగర్వాల్ కంపెనీ నుంచి వెలువడుతున్న బూడిద, దుమ్ము, కాలుష్యం కారణంగా చెట్ల గౌరారం, రంగయ్యపల్లి గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కంపెనీ వ్యర్థజలాల వల్ల వ్యవసాయ భూములు దెబ్బతింటున్నాయని, బోర్లలో కలుషిత నీరు వస్తోందని, పంటలు, కూరగాయలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాలుష్యం కారణంగా గ్రామస్తుల్లో శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని, ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.

**300 మంది పోలీసులతో నిర్బంధం చేశారన్న ఆరోపణ**
గ్రామ ప్రజల సమస్యలను వినిపించేందుకు వచ్చిన నాయకులు, యువకులను అడ్డుకునేందుకు సుమారు 300 మంది పోలీసులను మోహరించి బలవంతంగా అరెస్టు చేసి శంకరంపేట, శివంపేట పోలీస్ స్టేషన్లకు తరలించడం అప్రజాస్వామిక చర్య అని వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు.
"98 శాతం మంది కంపెనీకి వ్యతిరేకం" చెట్ల గౌరారం, రంగయ్యపల్లి గ్రామాల్లో దాదాపు 98 శాతం మంది ప్రజలు కంపెనీని తొలగించాలని కోరుతున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే గ్రామ ప్రజలకు సంబంధం లేని వ్యక్తులతో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం దుర్మార్గమని ఆరోపించారు.

**కలెక్టర్‌కు వినతి.. ఉద్యమం మరింత ఉధృతం చేస్తామన్న హెచ్చరిక**
ఈ అంశంపై జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తామని, అవసరమైతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్వయంగా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తామని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. అధికారులు స్పందించకపోతే రెండు గ్రామాల ప్రజలతో కలిసి జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించి గ్రామ ప్రజలకు న్యాయం జరిగే వరకు, కంపెనీని తొలగించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కేసులకు భయపడేది లేదని, ప్రజల కోసం ఎంతదూరమైనా వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు, యువకులు, మహిళలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

**శివ్వంపేట పోలీస్ స్టేషన్‌కు తరలింపు..**
**చెట్లగౌరారం, రంగాయిపల్లి లో ఉద్రిక్తత**



**శివ్వంపేట/మనోహరాబాద్, జూలై 7 (మహాప్రభ)**
మనోహరాబాద్ మండలం చెట్లగౌరారం గ్రామంలో ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్స్ నూతన పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి మంగళవారం నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా అదుపులోకి తీసుకుని శివ్వంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనేందుకు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులను కార్యక్రమం జరుగుతున్న ప్రాంతం ప్రధాన గేటు వద్ద పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో అక్కడ స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా నాయకులను అదుపులోకి తీసుకుని శివ్వంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. పోలీసుల చర్యపై బీఆర్ఎస్ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనే హక్కును కూడా నిరాకరించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో శివ్వంపేట మాజీ ఎంపీపీ హరికృష్ణ, మాజీ జెడ్పీటీసీ సత్యగౌడ్, మాజీ సర్పంచ్ భూషణం, శ్రీను తదితర బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.
**హైలైట్:**ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్తున్న ప్రతిపక్ష నాయకులను పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కు తరలించడంతో చెట్లగౌరారం పరిసరాల్లో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



**మెదక్ జిల్లా -07జూలై (మహాప్రభ )**
నెలవారీ తనిఖీ షెడ్యూల్‌లో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళవారం ఈవీఎం (ఇ వి యం )గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఈవీఎంల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ, ప్రవేశ నియంత్రణ చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే గోదాం వద్ద అమలులో ఉన్న భద్రతా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణను పర్యవేక్షించారు. ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా భారత ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగ అధికారులు, సంబంధిత సిబ్బంది, పాల్గొన్నారు.

## రామాయంపేట మున్సిపాలిటీలో హోటళ్లపై ఆకస్మిక తనిఖీలు

**-అపరిశుభ్ర ఆహారం తయారీకి 2 హోటళ్లకు 40,000 జరిమానా**





**రామాయంపేట, జూలై 7 (మహాప్రభ)**
రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా మున్సిపల్ కమిషనర్ శ్రీ రవీందర్ మరియు శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీమతి వనిత ఆధ్వర్యంలో నేడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 2 హోటళ్లకు భారీ జరిమానా: ఈ తనిఖీల్లో భాగంగా పట్టణంలోని హోటళ్లను సందర్శించగా, నూర్ హోటల్ మరియు బ్లూ డైమండ్ హోటల్ లలో కుళ్లిపోయిన ఆహార పదార్థాలతో వంటలు చేయడం, పదార్థాలను అపరిశుభ్రంగా నిల్వ చేయడం గుర్తించారు. ఆహార భద్రతా ప్రమాణాలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు నూర్ హోటల్‌కు 20,000, బ్లూ డైమండ్ హోటల్‌కు 20,000 చొప్పున మొత్తం 40,000 జరిమానా విధించారు.
**కమిషనర్ హెచ్చరిక:** ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ, పట్టణంలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు శుభ్రత పాటిస్తూ తాజా పదార్థాలతో మాత్రమే ఆహారం తయారు చేయాలని సూచించారు. ప్రజారోగ్యానికి విఘాతం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి ఆకస్మిక తనిఖీలు ఇకపై కొనసాగుతాయని తెలిపారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీమ్ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని ధర్నా

**-కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిన విద్యార్థుల తల్లిదండ్రులు**



**మెదక్ జిల్లా -07జూలై (మహాప్రభ )**
మెదక్ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద వివిధ ప్రైవేట్ పాఠశాలలకు ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను హాస్టల్ కు అనుమతించడం లేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్ ప్రతిమసింగ్ ను ఘోరావ్ చేశారు....కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి వెళ్లకుండా వారి వాహనాన్ని అడ్డుకొని వాహనం ముందు విద్యార్థులు తల్లిదండ్రులు కూర్చొని ధర్నా చేపట్టారు... ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలతో మాట్లాడి విద్యార్థిని విద్యార్థులను పాఠశాలకు పంపించే విధంగా ఏర్పాటు చేస్తామని చెప్పిన విద్యార్థుల తల్లిదండ్రులు వినకుండా వారి వాహనాన్ని అడ్డుకున్నారు..కలెక్టర్ ప్రతిమా సింగ్ ఏం చేయలేక తిరిగి తన చంబార్ లోకి వచ్చరు...కలెక్టర్ వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు చేరుకొని కలెక్టర్ చాంబర్ ముందు కూర్చుని అరగంట పాటు ధర్నా చేపట్టారు.. తమ సమస్యను పరిష్కరించేంతవరకు ఇకనుంచి కదిలే ప్రసక్తి లేదని భీష్మంచు కూర్చున్నారు. విషయం తెలుసుకున్న మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ తన సిబ్బందితో కలెక్టర్ ఛాంబర్ వద్దకు వచ్చి ప్రైవేటు యాజమాన్యాలతో మాట్లాడి విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చజెప్పి పంపించారు.. దీంతో విద్యార్థిని తల్లిదండ్రులు ధర్నా విరమించారు...

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



**చందూరు -07జూలై (మహాప్రభ )**
చందూరు పట్టణంలో మంగళవారం కల్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులకు ఆర్థిక సాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల చెక్కులు అందజేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాకాంత్ శర్మ, సరిత, మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు,వైస్ చైర్మన్,కౌన్సిలర్లు,కో ఆప్షన్ మెంబర్లు,సర్పంచ్ లు,ఇతర ప్రజా ప్రతి నిధులు, కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించిన ఎమ్మెల్యే బాలునాయక్

**ఓటరు నమోదు ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే నెనావత్ బాలునాయక్**



**దేవరకొండ జూలై 7( మహా ప్రభ)**
దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ) కార్యక్రమంలో భాగంగా తన ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని బూత్ లెవెల్ ఆఫీసర్ ( బి ఎల్ ఓ)కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు. ఎన్నికల కమిషన్ చేపట్టిన సరికార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని, తమ ఓటు వివరాలను పరిశీలించుకుని అవసరమైనట్లయితే ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి నిర్ణీత గడువులోపు సమర్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితాలో పేరు సక్రమంగా ఉండటం ద్వారా మాత్రమే ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోగలరని, అందువల్ల ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా బి ఎల్ ఓ లను లేదా సంబంధిత అధికారులను సంప్రదించి అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ ఎ) ప్రజలకు సర్ విధానంపై అవగాహన కల్పించి, ప్రతి అర్హుడి ఓటు జాబితాలో కొనసాగేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ప్రతి కుటుంబం ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల తహసీల్దార్ సంజీవ్ కుమార్, ఆర్ఐ కర్ణాకర్ రెడ్డి, బూత్ లెవెల్ ఆఫీసర్ ( బి ఎల్ ఓ) కిషన్, సరకోఆర్డినేటర్ కొర్ర రాంసింగ్, గ్రామ సర్పంచ్ నేనావత్ కవిత -- లచ్చిరాం, బి.ఎల్ .ఎ కొర్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.80 లక్షల సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బాలునాయక్ శంకుస్థాపన





**దేవరకొండ జూలై 7( మహా ప్రభ)**
“దేవరకొండ పట్టణంలోని 7వ వార్డులో రూ.80 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు.” అనంతరం నిర్మాణం జరుగుతున్న సీసీ రోడ్డుపై కాలినడకన పర్యటిస్తూ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దేవరకొండ పట్టణ అభివృద్ధికి అవసరమైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా చేపడుతూ దేవరకొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మున్సిపల్ అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


# ఆర్సిఓ అక్రమాల పై పిర్యాదు

**-సామాజికవేత్త శ్రీనివాస్ గౌడ్**



**దేవరకొండ జూలై 7( మహా ప్రభ)**
ఏంజేపీ బీసీ గురుకుల నల్గొండ జిల్లా ఆర్సి ఓ ఈ స్వప్న యొక్క అక్రమాలు, అరాచకాల పై గత కొన్ని సంవత్సరాలుగా డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించిన విషయం విధితమే. ఎన్నోసార్లు ఆమెను అడిగిన, మందలించిన ఆమె తీరు మారకపోవడం, అందుబాటులో ఉండకపోవడం ,కనీసం ఫోన్ లో కూడా సమాధానం ఇవ్వకపోవడంతో డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాసబ్ ట్యాంక్ లోని మహాత్మ జ్యోతిబాపూలే ఆఫీస్ లో సెక్రెటరీ బడుగు సైదులు మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ బాలమయాదేవి కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదులో ప్రధానంగా నల్లగొండ జిల్లాలో కావాలనే ఇంటర్మీడియట్ లోని సీఈసీ గ్రూపులో సీట్లు భర్తీ చేయకపోవడం, అహంకారపూరితమైన, కుట్రపూరితంగా, దురుద్దేశంతో వ్యవరించడం ,దురసు ప్రవర్తన, కుల వివక్ష, ఇంటర్మీడియట్ అడ్మిషన్ విషయాల్లో పారదర్శకత లేకపోవడం, సమయపాలన పాటించకపోవడం, ప్రజలకు విద్యార్థులకు, బీసీ ఉద్యమ నాయకులకు అందుబాటులో ఉండకపోవడం, విద్యార్థులు వారి తల్లిదండ్రుల పై దురుసుగా ప్రవర్తిస్తూ, అసభ్యకరమైన పదజాలంతో రెచ్చిపోవడం , డేమోల పేరిట డబ్బు దన్నుకోవడం మరియు బీసీ గురుకుల లోనే పనిచేస్తే బీసీ వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారు అని ఆయన ఈ ఫిర్యాదులో తెలియజేయడం జరిగింది. మరియు ఈ ఫిర్యాదులో ఆమె చేసిన అక్రమాల చిట్టాను, అవినీతిని ప్రశ్నిస్తూ స్పష్టంగా వారికి కల్పి వివరించారు. సుమారుగా రెండు పేజీల లేఖ ద్వారా ఆమె అవినీతిని ఎండగట్టి పిర్యాదు చేశారు. ఈ పిర్యాదు పత్రాన్ని మీడియా ముందు పెట్టారు. ఈ పిర్యాదు ను సెక్రటరీ మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ లు నిషితముగా పరిశీలించారు. ఒక వారం రోజుల్లోనే ఆమె పై చర్య ఉంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఒక వేళ వారం రోజుల్లో ఆమెను సస్పెండ్ చేయకపోతే పెద్దయెత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు

# మెదక్‌లో అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్



తెలంగాణ ప్రభుత్వం
మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, మెదక్ జిల్లా
పత్రికా ప్రకటన

తేదీ: 07-07.2026

అంగన్వాడి టీచర్ మరియు అంగన్వాడి ఆయా (తండాలలో) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

మెదక్ జిల్లాలోని,మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ పరిధిలో గల ఐ.సి.డి.యస్ అల్లాదుర్గ్, మెదక్ , నర్సాపూర్, రామాయంపేట ప్రాజెక్టులో ఖాళీగా ఉన్న అంగన్ వాడి టీచర్లు మరియు గిరిజన ప్రాంతంలో అంగన్వాడి సహాయకురాలు పోస్టులు భర్తీ చేయడానికి అర్హులైన మహిళ అభ్యర్థినుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు కోరనైనది. తేది: 10-07-2026 నుండి 24-07-2026 వరకు సాయంత్రము 5.00 గంటలలోపు క్రింద తెలిపిన వెబ్ సైటు లో దరఖాస్తు చేసుకోగలరు. ఖాళీలు, విద్యార్హత మరియు రిజర్వేషన్లకు సంబధించిన పూర్తి వివరములు http://wdcw.tg.nic.in వెబ్ సైట్ నుసంప్రదించగలరు.

@@@@

1. ఖాళీల వివరాలు:

| క్రమ సంఖ్య | ప్రాజెక్టు పేరు | ఖాళీ పోస్టుల వివరము | | మొత్తం |
|---|---|---|---|---|
| | | అంగన్ వాడి టీచర్ | అంగన్ వాడి హెల్పర్ | |
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | అల్లాదుర్గ్ | 15 | 17 | 32 |
| 2 | మెదక్ | 9 | 5 | 14 |
| 3 | నర్సాపూర్ | 23 | 56 | 79 |
| 4 | రామాయంపేట | 29 | 9 | 38 |
| | మొత్తం | 76 | 87 | 163 |

అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఉండవలసిన అర్హతలు:

- విద్యఅర్హత : సదరు అంగన్వాడి టీచర్ పోస్ట్ అభ్యర్థునిలు తప్పనిసరిగా ఇంటర్ ఉత్తీర్ణులై ఉండవలయును.
  ఆయా(హెల్పర్) పోస్ట్ కు ఇంటర్ అభ్యర్థినులు లేని యెడల 10వ తరగతి ఉత్తీర్ణులైన వారిని ఎంపిక పరిగణలోకి తీసుకోబడును.
- వయస్సు: 01/07/2026 నాటికి 18 సంవత్సరములు నుండి 35 సంవత్సరములలోపు ఉండాలి.
- స్థానికత : దరఖాస్తు చేసుకోబోయే మహిళలు అంగన్వాడి కేంద్రానికి తప్పనిసరిగా స్థానిక వాస్తవ్యులై /నివాసమై ఉండాలి.
- గ్రామీణ ప్రాంతానికి సదరు గ్రామ పంచాయతీకి చెందిన వారు అయి ఉండాలి.
- పట్టణ ప్రాంతానికి సంబంధిత వర్డ్ కు చెందిన వారు అయి ఉండాలి.
- ఎస్సీ సబ్ ప్లాన్ కింద ఎస్సీలకు కేటాయించిన అంగన్వాడి టీచర్ మరియు అంగన్వాడి హెల్పర్ పోస్టులకు అదే హాబ్లెట్/ ఆవాసం (Habitation) కు చెందిన ఎస్టీ అభ్యర్థులు మాత్రమే అర్హులు.
- ఎస్సీ సబ్ ప్లాన్ కింద ఎస్సీలకు కేటాయించిన అంగన్వాడి టీచర్ మరియు అంగన్వాడి హెల్పర్ పోస్టులకు అదే గ్రామపంచాయితీకి చెందిన ఎస్సీ అభ్యర్థులు మాత్రమే అర్హులు.
- సంబంధిత తహసిల్దార్ గారిచే ధృవీకరించిన నివాస ధృవీకరణ పత్రము తప్పనిసరిగా జతచేయవలయును. ఈ నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఒక సంవత్సరము లోపు తీసుకున్న నివాస ధ్రువీకరణ పత్రములను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.
- రిజర్వేషన్: పోస్టువారీగా నిర్ధేశించిన రోస్టర్ పాయింట్ (కులం/ వర్గం)కు సంబంధించిన అభ్యర్థినులు మాత్రమే అర్హులు. సంబంధిత తహసిల్దార్ గారిచే ధృవీకరించిన కులం/ వర్గం ధృవీకరణ పత్రము తప్పనిసరిగా జతచేయవలయును.
- ఒక వేళ అభ్యర్థిని పేరులో ఏమైనా మార్పు ఉన్నట్లయితే అది గెజిట్ లో గాని, కోర్టు ఉత్తర్వులు గాని ఉంటేనే ఆ అభ్యర్థిని పేరును పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

ఈ క్రింది తెలపబడిన వికలాంగులైన అభ్యర్థినులు కూడా దరఖాస్తు చేసుకోనవచ్చు.

1. వినికిడి పరికరాన్ని ఉపయోగించి వినగలిగిన వారు.
2. అందత్వం ఉన్నప్పటికీ (Escort) ఇతరుల సహాయం లేకుండా విధులు నిర్వర్తించు కోగలిగిన వారు.
3. కాళ్ళు, చేతులకు సంబంధించిన అంగ వైకల్యం కలిగినప్పటికీ పూర్వ ప్రాథమిక విద్యను నేర్పుటకు గానీ, పిల్లల సంరక్షణ కు ఏలాంటి ఆటంకం లేకుండా చేయగలిగిన వారు.

ఆన్ లైన్లో అప్ లోడ్ చేయవలసిన ధ్రువపత్రాలు (Scanned copies)

1. పుట్టిన తేదీ / వయస్సు ధృవీకరణపత్రము ( SSC certificate ).
2. కుల ధృవీకరణపత్రము తహసిల్దార్ చే
3. విద్యార్హత ధృవీకరణపత్రము. ఇంటర్ / ఆ పై విద్య అర్హతలు మార్కుల జాబితా.
4. నివాస ధృవీకరణపత్రము. తహసిల్దార్ చే
5. అంగవైకల్యం కలిగిన వారు సదరం సర్టిఫికెట్
6. వితంతువు అయితే భర్త మరణ ధృవీకరణపత్రము.
7. అనాథ అయితే అనాథ సర్టిఫికేట్.

ప్రాజెక్టుల వారిగా ఖాళీల పూర్తి వివరాలు http://wdcw.tg.nic.in వెబ్ సైట్ చూడగలరు.
ఈ నోటిఫికేషన్ పూర్తిగా రద్దు పరచటానికి గానీ, మార్పులు చేయడానికిగానీ జిల్లా కలెక్టర్ గారికి పూర్తి అధికారం కలదు.

జిల్లా సంక్షేమాధికారిణి,
మహిళా శిశు వికలాంగుల మరియు
వయోవృద్ధుల సంక్షేమ శాఖ

**మెదక్, జూలై 7: (మహాప్రభ)**
మెదక్ ఐసీడీఎస్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సీడీపీవో వెంకటరమణమ్మ తెలిపారు. ఐసీడీఎస్ పరిధిలోని 9 అంగన్వాడీ కేంద్రాలు, 5 మినీ అంగన్వాడీ (గిరిజన , ఆయాలు) కేంద్రాల్లో టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. అర్హత, ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ నుంచి 24వ తేదీ వరకు సంబంధిత ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. పోస్టులకు సంబంధించిన అర్హతలు, ఎంపిక విధానం, అవసరమైన ధ్రువపత్రాల వివరాలు నోటిఫికేషన్‌లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు నిర్ణీత గడువులోపు దరఖాస్తులు సమర్పించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సీడీపీవో వెంకటరమణమ్మ కోరారు.

# ఓటు ఉంటేనే ప్రభుత్వ పథకాలు ప్రతి ఓటును కాపాడుకోవడం

**కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకులు, బిఎల్ఎ బాధ్యత దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ డివిజన్ జూలై 7( మహాప్రభ )**
డిండి మండలం గుండ్లపల్లి గ్రామంలో నిర్వహించిన మండల బి ఎల్ ఎ లు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల అవగాహన సదస్సులో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత కూడా పాల్గొని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూభారత ఎన్నికల సంఘం చేపడుతున్న సార్ ప్రక్రియను ప్రతి ఒక్కరూ పూర్తిగా అర్థం చేసుకుని, అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, ఓటు లేకపోతే వ్యక్తి తన ప్రజాస్వామ్య హక్కును కోల్పోవడమే కాకుండా సమాజ అభివృద్ధిలో తన పాత్రను కూడా కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఎ బూత్ స్థాయి నాయకుడు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి ఓటరు జాబితాను పరిశీలించాలని అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి ఓటును కాపాడుకోవడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. సార్

ప్రక్రియలో అవసరమైన దరఖాస్తులు, పత్రాల సమర్పణ, అభ్యంతరాల నమోదు వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ప్రజలకు సహాయం చేయాలని, పార్టీ శ్రేణులు ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉండాలని కోరారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమఅభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రతి ఓటును పరిరక్షించడమే విజయానికి బాట అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సార్ కార్యక్రమంలో అత్యంత వేగవంతంగా ఓట్లను ఆన్లైన్ చేస్తున్న బి ఎల్ ఏ లను వేదికపై దేవరకొండ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల శశిధర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, సార్ నియోజకవర్గం కోఆర్డినేటర్ కొర్ర రాంసింగ్ నాయక్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సాయి, సర్పంచులు, ఉప సర్పంచులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బీఎల్ఏలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామాయంపేట ఐసీడీఎస్‌లో అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**జూలై 10 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ**



**రామాయంపేట, జూలై 7 (మహాప్రభ)**
రామాయంపేట ఐసీడీఎస్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, మినీ అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సీడీపీవో ఎన్. స్వరూప తెలిపారు. ఆమె వివరాల ప్రకారం, రామాయంపేట ఐసీడీఎస్ పరిధిలో 29 అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్ పోస్టులు, 9 మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో మినీ అంగన్‌వాడీ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు జూలై 10 నుంచి 24వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సీడీపీవో తెలిపారు. విద్యార్హతలు, వయోపరిమితి, రిజర్వేషన్లు, ఇతర నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరాలను మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించాలని సూచించారు. అర్హత కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీవో ఎన్. స్వరూప కోరారు.

# ఘనంగా జరిగిన ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**దేవరకొండ జూలై 7 (మహాప్రభ**
నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి లోని ధోనియాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. సైనిక్ దళ్ కన్వీనర్ ప్రసాద్పాల్గొన్న ఎమ్మార్పీఎస్ ప్రాముఖ్యతను వివరించారు ప్రతి ఒక్కరూ మన యొక్క స్థితిని కోల్పోకుండా కోల్పోకుండా ఉండాలనిమనకి ఇవ్వబడిన అతి ముఖ్యమైన విలువలను కొనియాడుతూ మానవ మనుగడను కొనసాగించాలని తెలియపరిచారు. ముఖ్య అతిథులు. ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్. కొండమల్లేపల్లి. మండల కన్వీనర్. మేదరి.ప్రసాద్. ఎమ్మార్పీఎస్ కొండ మల్లేపల్లి. మండల. అధ్యక్షుడు. ఏదుల.ఎల్లయ్య. ధోనియాల.గ్రామ. సర్పంచ్. ఇరిగి. రామకృష్ణ. ఎమ్మార్పీఎస్. ధోనియాల. గ్రామ శాఖ అధ్యక్షుడు. అందుగుల.శ్రీను. ఉపాధ్యక్షుడు. ఎలిమినేటి. నరేష్. గ్రామ పెద్దలు. మాజీ ఉప సర్పంచ్. ఐతపాక.సురేష్. ఎలిమినేటి.లక్ష్మయ్య. మద్దిమడుగు. ఎల్లయ్య. ఎలిమినేటి.రాములు. మద్దిమడుగు.అంజయ్య. అందుగుల.లక్ష్మయ్య. ఆడెపు. మల్లయ్య. అందుగుల.అల్లాజి.బుడిగపక.ఆంజనేయులు. ఎలిమినేటి. కాశయ్య.బుడిగపాక.హరీష్. ఎలిమినేటి.గిరి. మేకల. శ్రీకాంత్.బుడిగపాక.అనిల్. బుడిగపాక.నరసింహ. మేకల. రాంబాబు.

# నేడు దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే నెనావత్ బాలునాయక్ పర్యటన



**దేవరకొండ జూలై 9( మహాప్రభ )**
ఉదయం 09:00 గంటలకు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో లిరైతు సేవ సహకార సంఘం లిమిటెడ్ కొండమల్లేపల్లి ఆధ్వర్యంలో ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ రిటైల్ ఔట్ లెట్ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 09:30 గంటలకు పీఏ పల్లి మండల కేంద్రంలో లిప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో 75 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న వసతి గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం పీఏ పల్లి మరియు గుడిపల్లి మండలాలలో సర్ ప్రక్రియపై వివిధ గ్రామాలలో పర్యటిస్తూ,ఓటర్లను అవగాహన సదస్సులి కార్యక్రమంలో పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ ప్రజా పాలనలో విద్యార్థులకు యూనిఫామ్స్ ఇవ్వలేదు




**దేవరకొండ జులై 7 ( మహాప్రభ )**
కాంగ్రెస్ ప్రజా పాలన లో ప్రభుత్వ పాఠశాలలో పేద మధ్యతరగతి విద్యార్థుల కు యూనిపామ్స్ ఇవ్వలేదని,సాజ, సా,దీజ, సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు నోట్ బుక్స్ అందించాలని విన్నుత నిరసన బట్టలు లేకుండా ఆకులు కట్టుకుని , నోటు బుక్స్ కావాలని తాటికమ్మలపై అక్షరాలు రాస్తూ నిరసన తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు గారు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మం పాటి శంకర్ జిల్లా ఆఫీస్ బేరర్స్ ,బుడిగ వెంకటేష్, కుర్ర సైదా, రమేష్, రవీందర్, కిరణ్,జిల్లా నాయకత్వం పాల్గోన్నారు.

## దామర చెరువులో కల్తీకల్లు విక్రయాలు జోరు..

**-పట్టించుకోని అధికారులు మహిళా సంఘాల ఆగ్రహం, ధర్నా హెచ్చరిక**



**రామాయంపేట, జులై 7 (మహాప్రభ):**
రామాయంపేట చుట్టుపక్కల గ్రామాల్లో కల్తీకల్లు విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని మహిళా సంఘాలు ఆరోపించాయి.
**దామరచెర్లలో భారీ విక్రయాలు:** ముఖ్యంగా దామరచెర్ల గ్రామంలో భారీ ఎత్తున కల్తీకల్లు అమ్మకాలు జరుగుతున్నాయి. కల్తీ కల్లులో డైజెపామ్, ఎక్స్‌పైర్ అయిన మందు గోళీలు కలుపుతున్నారని మహిళలు ఆరోపించారు.
**కూలీల జీవితాలతో చెలగాటం:** పనులకు వెళ్లే కూలీలు ఈ కల్తీ కల్లు తాగి మత్తులోకి వెళ్లి పని చేయలేకపోతున్నారని వాపోయారు. బైకులపై ఇంటికి వెళ్లే సమయంలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.
అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు. భారీగా కల్తీ మందులు కల్తీ ఎందుకు కలుపుతున్నారని దుకాణ యజమానులను ప్రశ్నిస్తే వారు గొడవకు దిగుతున్నారని తెలిపారు. "మ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు,అంటూ బెదిరిస్తున్నారని ప్రజలు ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.
**ధర్నాకు సిద్ధం:** ఇదే పరిస్థితి కొనసాగితే పెద్ద ఎత్తున ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని, ధర్నాలు నిర్వహిస్తామని మహిళా సంఘాలు హెచ్చరించాయి. వెంటనే అధికారులు స్పందించి కల్లు దుకాణాలపై తనిఖీలు చేసి కల్తీని అరికట్టాలని డిమాండ్ చేశారు
**కల్తీకల్లు జోరు**
దామరచెర్లతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో కల్తీకల్లు విక్రయాలు. తేదీ అయిపోయిన మత్తుకు సంబంధించిన మందు గోళీలు కలిపి అమ్ముతున్నారని మహిళల ఆరోపణ. కూలీలు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన. అధికారులు స్పందించాలని డిమాండ్. –
కల్తీకల్లు విక్రయాలు జోరు । దామరచెర్లలో భారీ అమ్మకాలు । మత్తు మందు గోళీలు కలుపుతున్నారని ఆరోపణ । మహిళా సంఘాల ధర్నా హెచ్చరిక

## జాతీయ రహదారి-44పై భద్రతా పర్యవేక్షణ మరింత పటిష్ఠం చేయాలి

**- అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**






**తూప్రాన్ జులై 7,(మహాప్రభ)**
మంగళవారం తూప్రాన్ టోల్‌గేట్ వద్ద ఉన్న కంట్రోల్ రూమ్‌ను ఆయన పరిశీలించి సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఎన్‌హెచ్-44పై వాహనాల రాకపోకలను నిరంతరం పర్యవేక్షిస్తూ అనుమానాస్పద వాహనాలు, వ్యక్తుల కదలికలను వెంటనే గుర్తించి సంబంధిత పోలీసు స్టేషన్లకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాలు ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉండేలా నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్‌లో అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది తీసుకునే చర్యలు, సమాచార సేకరణ, స్థానిక పోలీసు స్టేషన్లతో సమన్వయం, స్పందించే విధానాన్ని అదనపు ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సమయంలో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు రహదారి భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వెంట తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, ఎస్ఐ గంగరాజు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# అవినీతిని బయట పెట్టండి పారితోషాలు పొందండి

### బడా బాబుల బాగోతాలు బట్టబయలు చేయడమే ఏకైక లక్ష్యం!

**తూప్రాన్ జూలై 7.(మహాప్రభ)**
మంచిగా, ధర్మంగా ఉండే ప్రజా పక్షపాత పత్రికలను, జర్నలిస్టులను సమాజంలో ఎవరూ పట్టించుకోరు. అదే ఎవరిదైనా అవినీతిని, అక్రమాలను సాక్ష్యాలతో సహా బయట పెడితేనే మీకు గుర్తింపు వస్తుంది, అప్పుడే మేము మీకు సహకరిస్తాం..." అంటూ కొందరు సమాజంలో పెద్దమనుషులుగా చలామణి అవుతున్న బడాబాబులు సవాల్ విసురుతున్నారు. సమాజంలో అత్యంత కీలకమైన రంగాలుగా భావించే విద్య, వైద్యం, ఆరోగ్యం, రాజకీయం,కార్పొరేట్ బిజినెస్ రంగాలలో తిష్టవేసి, వ్యవస్థలను అడ్డుపెట్టుకుని కోట్లకు పడగలెత్తిన కొందరు అవినీతి పరులు విసిరిన సవాల్‌ను చిన్న చూపు చూస్తున్న విలేకరుల బృందం అత్యంత సీరియస్‌గా స్వీకరించింది.బడా బాబుల ఓపెన్ ఛాలెంజ్ ?"మా బొక్కలను (అవినీతి అక్రమాలను) ధైర్యం ఉంటే బయట పెట్టండి.. మీరు అనుకున్న ప్రజాదరణను, జర్నలిజం సత్తాను సాధించండి.. ఇదే మీకు మా ఛాలెంజ్" అంటూ కొందరు అహంకారంతో మాట్లాడుతున్నారు.ధర్మంగా ఉంటే చేతగానితనంగా చూసే ఈ సమాజంలో,అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించడమే జర్నలిజం నిజమైన వృత్తిధర్మం అని కొందరు పై చిన్నచూపు చూస్తున్న విలేకరులు బృందం నమ్ముతోంది. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలవాల్సిన మీడియా.. కేవలం ప్రెస్ నోట్లకు,అధికారిక ప్రకటనలకే పరిమితం కాకుండా, నిగూఢంగా దాగి ఉన్న నిజాలను వెలికితీయాల్సిన సమయం ఆసన్నమైందని విలేకరుల బృందం స్పష్టం చేస్తోంది.విద్య, వైద్య రంగాల్లో దోపిడీపై ప్రత్యేక నిఘా ఈ రోజు సమాజంలో సామాన్యుడికి అందుబాటులో ఉండాల్సిన విద్య, వైద్య రంగాలు కొందరు బడా





వ్యాపారవేత్తల,రాజకీయ నాయకుల చేతుల్లో చిక్కి వ్యాపార వస్తువులుగా మారిపోయాయి. చదువుల పేరిట కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీ, అడ్మిషన్ల అక్రమాలు ఒకవైపైతే..ప్రాణాలు కాపాడాల్సిన వైద్య రంగంలో కార్పొరేట్ ఆసుపత్రులు,స్కానింగ్ సెంటర్లు, ఫార్మా మాఫియాలు సామాన్యుడి రక్తాన్ని జుర్రుకుంటున్నాయి. ఉచితంగా,నాణ్యంగా అందాల్సిన ప్రజా ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టి కోట్ల రూపాయలు గడిస్తున్న సదరు బడా బాబుల ఇళ్లకు, వ్యాపార సామ్రాజ్యాలకు ఉన్న లొసుగులను, వారి వెనుక ఉన్న అదృశ్య హస్తాలను ఒక్కొక్కటిగా లాగడానికి విలేకరుల బృందం ప్రణాళిక సిద్ధం చేసింది.రాజకీయ, బిజినెస్ రంగాల అక్రమ దందా రాజకీయ అధికారాన్ని అడ్డం పెట్టుకుని,వ్యాపార సామ్రాజ్యాలను విస్తరిస్తూ, పన్నుల ఎగవేతకు పాల్పడుతూ, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న కబంధ హస్తాల అసలు రంగును సమాజం ముందు ఉంచబోతున్నాం. ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతూ బ్యాక్‌డోర్ బిజినెస్‌లు నడుపుతున్న కొందరి పూర్తి చిట్టా ఉన్నది.మరికొందరి చిట్టా స్వీకరించడానికి విలేకరుల బృందం సిద్ధంగా ఉంది. అభివృద్ధి పేరిట జరుగుతున్న కాంట్రాక్టుల అవినీతి, పర్సంటేజీల పంపకాలు,నాణ్యతా లోపాలను సాక్ష్యాధారాలతో సహా నిలదీసేందుకు విలేకరులు క్షేత్రస్థాయి పరిశోధనలు ప్రారంభించారు.

## ప్రయివేట్,సిబిఎస్ఏ విద్యా సంస్థల్లో స్పెషల్ టీచర్స్ నియమించాలి.

**-నిబంధనలు ఉల్లంగిస్తున్న విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలి.**
**-ఎన్ పి ఆర్ డి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా.**
**-ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య.**

**మెదక్ జిల్లా -07జూలై (మహాప్రభ ).**
ప్రయివేట్, కార్పొరేట్, ఎయిడెడ్ విద్యా సంస్థల్లో స్పెషల్ టీచర్స్ నియమించాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డి ఆర్ ఓ కి వినతి పత్రం అందజేశారు. ధర్నాను ఉద్దేశించి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య,మెదక్ జిల్లా కార్యదర్శి కె యశోద మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని ప్రయివేట్ విద్యా సంస్థల్లో స్పెషల్ టీచర్స్ నియమించే విదంగా చర్యలు తీసుకోవాలని, ర్యాంపులు నిర్మించాలని డిమాండ్ చేశారు.జిల్లాలో మెదక్, తుప్రాన్, నర్సాపూర్, రామాయంపేట,చేగుంట, పెద్దశంకరంపేట్ ప్రాంతాల్లో వందలాది ప్రయివేట్ విద్యా సంస్థలున్నయని అన్నారు స్టేట్ బోర్డు మరియు సెంట్రల్ బోర్డ్ స్కూల్స్ నడుస్తున్నయని,2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం సెక్షన్ 16,17 మరియు జివో యం ఎస్ నెం 3,01.05.2018 ప్రకారం ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యా సంస్థలు అంగవైకల్యం కలిగిన పిల్లలకు సమగ్ర విద్యా అందించడంతో పాటు ప్రత్యేక బోధన కోసం ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచాలని నిబంధనలు ఉన్న ఎందుకు అమలు




చేయడం లేదని అన్నారు.సిబిఎస్ఇ ఆఫిలియేషన్ బై లా మరియు 2024 మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ఇంక్లూసీవ్ ఎడ్యుకేషన్ సౌకర్యాలు కల్పించడంతో పాటు స్పెషల్ ఎడ్యుకేటర్లను నియమించాలని నిబంధనలు ఉన్నప్పటికీ జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో అమలు కావడం లేదని తెలిపారు .జిల్లాలోని ప్రయివేట్ విద్యా సంస్థలు బహుళ అంతస్థుల్లో నడుపుతున్నాయని,ఏ విద్యా సంస్థలో కూడా లిఫ్ట్, ర్యాంపు సౌకర్యం లేదని,ప్రయివేట్ విద్యా సంస్థలు అంగవైకల్యం కలిగిన పిల్లలకు ప్రవేశం కల్పించడంతో పాటు స్పెషల్ ఎడ్యుకేటర్, రిసోర్స్ టీచర్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఇండివిద్యుయల్ ఎడ్యుకేషన్ ప్లాన్, బ్రెయిలి, సైన్ లాంగ్వేజ్ బోధన పద్ధతులను అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిబంధనలు ఉన్న జిల్లాలో అమలు కావడం లేదని విమర్శించారు .ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో స్పెషల్ టీచర్స్ నియామకాలు చేసిందని అన్నారు .జిల్లాలోని ప్రయివేట్, ఎయిడెడ్ విద్యా సంస్థల్లో 1-5వ తరగతి వరకు వేలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, వీరిలో అనేక మందిలో ప్రవర్తనలో మార్పు, ఇతర విద్యారులతో కలిసి పోకపోవడం, లేర్నింగ్ డిసెబులిటి, అక్షరాలను సరిగా పలకకపోవడం, ఆటీజం, మానసిక వైకాల్యం లాంటి వాటిని గుర్తించి, వారిని సాధారణ విద్యార్థులుగా మార్చడానికి స్పెషల్ ఎడ్యుకేటర్ తప్పనిసరిగా అవసరం అవుతుందని అన్నారు. ప్రయివేట్ విద్యా సంస్థల్లో కూడా స్పెషల్ టీచర్స్ నియమించడంతో పాటు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు బోధనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, బాలభరోసా పథకంలో భాగంగా ప్రయివేట్, ఎయిడెడ్ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యరులలో వైకాల్యలను గుర్తించేందుకు ప్రత్యేక శిబిరలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు స్పెషల్ టీచర్స్ నియామకాల చేపట్టడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో గత సంవత్సరం మానసిక వైకాల్యం కలిగిన విద్యార్థికి అడ్మిషన్ నిరకరించడం జరిగిందని అన్నారు. సి బి యస్ సి పాఠశాలలు నడుపుతున్న యాజమాన్యాలు సెంట్రల్ బోర్డ్ నిబంధనలు ఉల్లంగిస్తున్న విద్యా శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.చదువులో వెనకబడిన విద్యార్థులను గుర్తించడం యాజమాన్యల బాధ్యత కదా అని అన్నారు. ప్రయివేట్ విద్యా సంస్థల్లో స్పెషల్ టీచర్స్ నియమించే వరకు ఉద్యమం చెస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కె మల్లేశం, జిల్లా అధ్యక్షులు ముత్యాలు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె కవిత, వై దుర్గ, టి యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు స్వరూప, గుమ్మడిదల శ్రీనివాస్,కె చంద్రం , సహాయ కార్యదర్శులు సి ఎచ్ శ్రీనివాస్,పి చంద్రం, వెంకన్న జిల్లా నాయకులు సాయిలు, భాగయ్య, రమేష్, సత్యమ్మ, పోచమ్మ, లింగయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండాలి

**-జిల్లాలో వ్యవసాయ కార్యకలాపాలపై కలెక్టర్ సమీక్ష.**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

**మెదక్ జిల్లా -07జూలై (మహాప్రభ )**
జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ సన్నాహాలు, రైతులకు అవసరమైన వ్యవసాయ ఇన్‌పుట్ల సరఫరా, ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ నేడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంటల సాగు పురోగతి, వర్షపాతం పరిస్థితులు, నీటి లభ్యత, ఎరువుల నిల్వలు, పంటలలో తెగుళ్ళు, కీటకాల నివారణ చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.



వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు శాస్త్రీయ సాగు విధానాలు, సమతుల్య ఎరువుల వినియోగం, నేల పరీక్షలు, సూక్ష్మపోషకాల వినియోగం, నీటి యాజమాన్యంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సంయుక్త వ్యవసాయ సంచాలకులు, జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్..

### - నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్ పడింది. గడిచిన నాలుగు సెషన్లలో లాభాలను ఆర్జించిన సూచీలు మంగళవారం నష్టాలతో ముగిశాయి. ఉదయం లాభాలతో మొదలైన సూచీలు ఊగిసలాడాయి. బలహీనమైన అంతర్జాతీయ సంకేతాలు, మెటల్, రియాల్టీ షేర్ల పతనం సూచీలపై ప్రభావం చూపింది. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలకు నష్టాలు తప్పలేదు. సెన్సెక్స్ 104.35 పాయింట్లు కోల్పోయి 78,180.72 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 31.65 పాయింట్లు పతనమై 24,398.70 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30లో హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టైటాన్, ఎటర్నల్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, ఎల్ అండ్ టీ, రిలయన్స్, ఐసీఐసీఐ షేర్లు నష్టాలను చవిచూశాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 94.94గా ఉంది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.74 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ 4,137 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## దిగి వస్తున్న బంగారం ధరలు.. వెండి ధర ఎంతంటే..

ప్రస్తుతం దేశంలో బంగారం, వెండి ధరలు దిగి వస్తున్నాయి. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, జూలై 7వ తేదీన దేశంలో బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,46,610 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,34,390 వద్ద కొనసాగుతోంది. అలాగే ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,46,710 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,34,540 వద్ద కొనసాగుతోంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,46,610 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,34,390 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,46,610 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,34,390 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,47,920 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,35,590 వద్ద కొనసాగుతోంది. అలాగే



కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,46,610 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,34,390 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే హైదరాబాద్, విజయవాడ, కేరళలో రూ.2,49,900 ఉండగా, ఢిల్లీ, ముంబై, బెంగళూరుతో పాటు ఇతర ప్రాంతాల్లో రూ.2,44,900 వద్ద కొనసాగుతోంది. తాజాగా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచే అవకాశం ఉందనే వార్తలు నెమ్మదిగా తగ్గుతున్న నేపథ్యంలో బంగారం ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అమెరికా డాలర్ విలువ బలపడటంతో బంగారం ధర మళ్లీ తగ్గడం ప్రారంభించింది. అయితే అమెరికాలో జాబ్స్ మార్కెట్ సానుకూలమైన ఫలితాలు రాని కారణంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్‌డ్డీ రేట్లను స్థిరంగా ఉంచడం లేదా తగ్గించే అవకాశం ఉన్నట్లు వార్తలు బలపడుతున్నాయి ఈ నేపథ్యంలో కూడా బంగారం ధరలు పెరిగేందుకు దోహదపడే అవకాశం ఉంది.

## మహీంద్రా యువో టెక్ ట్రాక్టర్

**ముంబై,**


ప్రముఖ ట్రాక్టర్ల తయారీ సంస్థ మహీంద్రా ట్రాక్టర్..దేశీయ మార్కెట్‌కు మరో ట్రాక్టర్‌ను పరిచయం చేసింది. యూవో టెక్ం585 డీఐవీఐ పేరుతో విడుదల చేసిన ఈ ట్రాక్టర్ మల్టీపర్పస్‌గా వినియోగించుకోవచ్చునని తెలిపింది. ఈ నూతన ట్రాక్టర్లపై ఆరేండ్ల వ్యారెంటీ కల్పిస్తున్నది. దీంతోపాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో ఏడు కొత్త ట్రాక్టర్లు, 12 నూతన ఫీచర్లతో వీటిని తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు.



## టీమిండియా వస్తే భద్రత పెంచేందుకు సిద్ధమే..

### బంగ్లా బోర్డు వెల్లడి..!


భారత్‌తో క్రికెట్ సంబంధాలు పునరుద్ధరణ కోసం బంగ్లాదేశ్ బోర్డు ప్రయత్నాలు చేస్తోంది. టీ20 ప్రపంచకప్‌లో ఆడబోమని బెట్టుచేసి చివరకు వేటుకు గురవ్వడంతో బుద్ధి తెచ్చుకున్న బీసీబీ.. ద్వైపాక్షకి సిరీస్‌కు సిద్ధమంటోంది. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్‌లో టీమిండియా వస్తే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తామని బంగ్లా క్రికెట్ బోర్డు సెక్యూరిటీ కమిటీ చైర్మన్ సయీద్ ఇబ్రహీం అహ్మద్ అన్నాడు. భారత జట్టుతో సిరీస్ జరిపేందుకు తాము ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోబోమని సయీద్ పేర్కొన్నాడు. షెడ్యూల్ ప్రకారం నిరుడు జూన్‌లో టీమిండియా వన్డే సిరీస్ కోసం బంగ్లాదేశ్‌కు వెళ్లాలి. కానీ, అంతర్గత సంక్షోభం కారణంగా పర్యటన వాయిదా పడింది. దాంతో, షెడ్యూల్‌ను ఈ ఏడాది(2026) సెప్టెంబర్‌కు మార్చారు. కానీ, బంగ్లాలో హిందువులపై హింస, దాడులు.. ఐపీఎల్



నుంచి పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను తొలగించడం వంటివి ఇరుబోర్డుల మధ్య దూరాన్ని పెంచాయి. దానికి తోడు.. ఇండియాలో టీ20 ప్రపంచకప్‌ను బాయ్‌కాట్ చేయడం ద్వారా బంగ్లాదేశ్ బోర్డుకు, బీసీసీఐకి మధ్య అంతరం మరింత ఎక్కువైంది. ఈ నేపథ్యంలో.. ఆర్థికంగా నష్టపోయిన తమ బోర్డుకు ఊతమిచ్చేందుకు సెప్టెంబర్‌లో తమదేశానికి టీమిండియా వస్తే బాగుండని బీసీబీ కోరుకుంటోంది. అందుకే.. బీసీబీ భద్రతా కమిటీ ఛైర్మన్ సయీబ్ భద్రత కల్పించేందుకు మేము సిద్ధమని ప్రకటించాడు.'పర్యాటక జట్టుకు భద్రత అనేది ఆందోళనకలిగించే విషయం. ముఖ్యంగా భారత్ వంటి పెద్ద జట్ల భద్రతకు ప్రాధాన్యం ఎక్కువ ఇవ్వాల్సి ఉంటుంది. అయితే.. ఇప్పటివరకూ బీసీసీఐతో మా బోర్డు సభ్యులు మాట్లాడలేదు. కానీ, షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్‌లో టీమిండియా వస్తే.. ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకునే పూచీ మాది. ద్వైపాక్షిక సిరీస్‌ను పక్కాగా, నియంత్రణతో కూడిన వాతావరణంలో, భారీ భద్రత నడుమ జరిపేందుకు ప్రాధాన్యమిస్తాం. భద్రత పెంపు అనేది పరిస్థితిని బట్టి మారుతుంది. భారత జట్టు వస్తే మాత్రం కచ్చితంగా బందోబస్తును పెంచేందుకు సిద్ధమే. అయినా కూడా ఇప్పటివరకూ బీసీసీఐ నుంచి పర్యటనకు సంబంధించి ఎటువంటి వార్త అందలేదు' అని సయీద్ వెల్లడించాడు. స్వదేశంలో వచ్చే ఏడాది ఆసియా కప్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన చెప్పాడు. చివరిసారిగా 2016లో ఈ మెగా టోర్నీకి బంగ్లాదేశ్ ఆతిథ్యమిచ్చింది.

# స్పోర్ట్స్

## 38 ఏళ్లకే కన్నుమూసిన అఫ్గనిస్థాన్ మాజీ పేసర్..!



అఫ్గనిస్థాన్ మాజీ క్రికెటర్ షపూర్ జద్రాన్ కన్నుమూశాడు. కొన్నాళ్లుగా ప్రాణాంతకమైన జబ్బుతో బాధ పడుతున్న అతడు మృత్యువుతో పోరాడి తనువు చాలించాడు. రోగ నిరోధక వ్యవస్థను నాశనం చేసే హీమోఫాగోసిటిక్ లింఫోహిస్టియోసిస్టోసిస్ కారణంగా 38 ఏళ్ల వయసులోనే జద్రాన్ ఈ లోకాన్ని విడిచి వెళ్లాడు. జద్రాన్ మరణ వార్తను అఫ్గన్ క్రికెట్ ఎక్స్ పోస్ట్ ద్వారా వెల్లడించింది. మాజీ పేసర్ షపూర్ జద్రాన్ మరణంతో అఫ్గనిస్థాన్ క్రికెట్లో తీవ్ర విషాదం నెలకొంది. పొడగరి పేసరైన అతడి మృతిపట్ల అఫ్గన్ బోర్డు విచారం వ్యక్తం చేసింది. 'అఫ్గన్ క్రికెట్‌కు పునాది వేసిన వారిలో జద్రాన్ ఒకరు. అతడి అంకితభావం, నిబద్ధత అఫ్గన్ క్రికెట్ అభివృద్ధిలో ఎంతో కీలకమైంది. మా దేశం గర్వపడే ఆటగాడు అతడు. తొలినాళ్లలోనే అఫ్గన్ టీమ్ అంతర్జాతీయంగా గుర్తింపు సాధించడంలో జద్రాన్ కృషి ఉంది' అని ఏసీబీ ఎక్స్ పోస్ట్‌లో పేర్కొంది. కొన్ని రోజుల క్రితం చికిత్స కోసం భారత్‌కు వచ్చిన జద్రాన్.. ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందాడు. అయినా అతడి ఆరోగ్యం మెరుగవ్వలేదు. పదిహేడేళ్ల క్రితం అఫ్గనిస్థాన్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన షపూర్ జద్రాన్ నిరుడు అక్టోబర్ నుంచి అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. వైద్య పరీక్షల అనంతరం అతడికి హీమోఫాగోసిటిక్ లింఫోహిస్టియోసిస్టోసిస్ అనే ప్రాణాంతకమైన జబ్బు ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. మామూలుగా చిన్న పిల్లల్లో కనిపించే ఈ జబ్బు 37 ఏళ్ల షపూర్‌లో కనిపించడం డాక్టర్లను ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ సమస్య కారణంగా ఇన్నిరోజులు షపూర్ చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడు. హెచ్‌ఎల్‌హెచ్ సమస్య కారణంగా వాపు ఎక్కువవుతాయి. రోగనిరోధక వ్యవస్థ అతిగా స్పందించడం మూలంగా.. ఎముకల మజ్జ, కాలేయం, ప్లీహం, లింఫ్ గ్రంథులు వంటి వాటి పనితీరు దెబ్బ తింటాయి. ఆరడుగుల 2 ఇంచుల పొడవుండే షపూర్ జులపాల జుత్తుతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేవాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 80 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడీ పేసర్. 2009 నుంచి 2020 మధ్య కాలంలో ఈ పొడగరి స్పీడ్‌స్టర్ 44 వన్డేలు, 36 టీ20ల్లో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు.

## ముగిసిన రోనాల్డో కెరీర్.. పోర్చుగల్‌పై విక్టరీతో క్వార్టర్స్‌లోకి స్పెయిన్

టెక్సాస్:


ఫిఫా వరల్డ్‌కప్ నుంచి పోర్చుగల్ ఔటైంది. స్పెయిన్‌తో జరిగిన మ్యాచ్‌లో 1-0 గోల్స్ తేడాతో పోర్చుగల్ ఓడిపోయింది. స్టాపేజ్ టైంలో స్పెయిన్ ప్లేయర్ మైఖేల్ మెరినో 91వ నిమిషంలో గోల్ చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. ఫెర్రన్ టోరస్ నుంచి పాస్ అందుకున్న మెరినో.. పోర్చుగల్ గోల్‌కీపర్ డియోగో కోస్టాను బీట్ చేసి గోల్ చేశాడు. పోర్చుగల్ సూపర్‌స్టార్ క్రిస్టియానో రోనాల్డో తమ జట్టును ఆదుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించాడు. కానీ అతని పోరాటం ఫలించలేదు. దీంతో ప్రపంచకప్‌లో రోనాల్డో కెరీర్ ముగిసిపోయింది. ఇదే తనకు చివరి వరల్డ్‌కప్ అని రోనాల్డో ప్రకటించిన విషయం తెలిసిందే. 2010 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత తొలిసారి మళ్లీ క్వార్టర్స్ దశలోకి స్పెయిన్ ప్రవేశించింది. ఇక శుక్రవారం కాలిఫోర్నియాలో జరిగే క్వార్టర్స్‌లో ఆ జట్టు బెల్జియంతో తలపడనున్నది. ఫస్ట్ హాఫ్‌లో ఇరు జట్లు తీవ్రంగా పోరాడాయి. కానీ ఒక్క జట్టు కూడా గోల్ చేయలేకపోయింది. స్పెయిన్ తరపున మైఖేల్ ఒయర్‌జబాల్ .. ప్రత్యర్థి గోల్ పోస్టుపై మెరుపు దాడులు చేశాడు. కానీ గోల్స్ రాలేకపోయాయి. ఇక పోర్చుగల్ తరపున క్రిస్టియానో రోనాల్డో కూడా దూకుడుగా ఆడాడు. స్పెయిన్ గోల్




పోస్టుపై అటాక్ చేశారు. కానీ అతను కూడా సక్సెస్ కాలేదు. ఇక సెకండ్ హాఫ్‌లో రెండు జట్లు జాగ్రత్తగా ఆడాయి. కానీ ఎక్స్‌ట్రా టైంలో వచ్చిన ఇద్దరు సబ్‌స్టిట్యూట్లు.. స్పెయిన్‌కు విజయాన్ని అదించారు. ఫెర్రన్ టోరెస్, మెరినో కలిసి గోల్ చేశారు. మ్యాచ్‌కు ముందే ఇదే తన చివరి వరల్డ్‌కప్ అని క్రిస్టియానో రోనాల్డో పేర్కొన్న విషయం తెలిసిందే. వరల్డ్‌కప్‌లో పోర్చుగల్ ఓటమితో రోనాల్డో అంతర్జాతీయ కెరీర్ ముగిసింది. 41 ఏళ్ల రోనాల్డో.. ప్రపంచకప్ పోటీల్లో 27 మ్యాచ్‌లు ఆడి 11 గోల్స్ చేశాడు. కానీ వరుసగా ఆరు వరల్డ్‌కప్స్‌లో గోల్స్ చేసి కొత్త రికార్డును స్థాపించాడు. అయితే అంతర్జాతీయ మ్యాచుల్లో మాత్రం అతను అత్యధికంగా 146 గోల్స్ చేశాడు. ఈ టోర్నమెంట్‌లో రోనాల్డో మూడు గోల్స్ చేశాడు. కానీ స్పెయిన్ గోల్ కీపర్ ఉనై సిమన్ గీతను దాటలేకపోయాడు. ఈ టోర్నీలో సిమన్ ఇప్పటి వరకు ఒక్క గోల్ కూడా ప్రత్యర్థులకు ఇవ్వలేదు. ఈ టోర్నీలో 609 నిమిషాల పాటు గోల్ కీపింగ్ చేసిన సిమన్.. ఇప్పటి వరకు ఒక్క గోల్ కూడా అతను సమర్పించలేదు.

# జైలర్ 2 బిజినెస్‌కు భారీ క్రేజ్..

## - రిలీజ్‌కు ముందే మలయాళంలో రికార్డు డిమాండ్



సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన 'జైలర్' సినిమా బాక్సాఫీస్ వద్ద సృష్టించిన సంచలనం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లోనూ భారీ విజయాన్ని అందుకుంది. ముఖ్యంగా మలయాళ మార్కెట్‌లో ఈ చిత్రం అనూహ్యమైన వసూళ్లు సాధించి రజినీకాంత్ కెరీర్‌లోనే అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు ఈ బ్లాక్‌బస్టర్‌కు సీక్వెల్‌గా రూపొందుతున్న జైలర్ 2 పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన రిలీజ్ డేట్ గ్లింప్స్ సినిమాపై ఉన్న హైప్‌ను మరింత పెంచింది. సోషల్ మీడియాలో ఆ వీడియోకు విశేష స్పందన లభించడంతో అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి.తాజా సమాచారం ప్రకారం, జైలర్ 2 విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, సినిమా థియేట్రికల్ హక్కుల కోసం ఇప్పటికే మలయాళ మార్కెట్‌లో పోటీ మొదలైనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కేరళలో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు ఈ సినిమా హక్కులను దక్కించుకోవడానికి ఆసక్తి చూపుతున్నాయని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మొదటి భాగం కేరళలో అద్భుతమైన వసూళ్లు సాధించడంతో పాటు, మలయాళ స్టార్ మోహన్‌లాల్ ప్రత్యేక పాత్రలో కనిపించడం అక్కడి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. దీంతో రెండో భాగంపై కూడా ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. 'జైలర్' తొలి భాగంలో మోహన్‌లాల్ ప్రత్యేక పాత్రకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. అదే తరహాలో 'జైలర్ 2'లో కూడా ఆయన పాత్రకు ప్రాధాన్యత ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్రబృందం ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అయినప్పటికీ, రజినీకాంత్‌తో పాటు మోహన్‌లాల్ క్రేజ్ కూడా మలయాళ మార్కెట్‌లో సినిమాకు అదనపు బలం చేకూరుస్తుందనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ప్రస్తుతం వినిపిస్తున్న సమాచారం ప్రకారం, 'జైలర్ 2' థియేట్రికల్ బిజినెస్ ఊహించిన దానికంటే పెద్ద స్థాయిలో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా దక్షిణాది మార్కెట్‌లో ఈ సినిమాకు భారీ డిమాండ్ ఉండటంతో పంపిణీ హక్కుల కోసం తీవ్ర పోటీ నెలకొనే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఈ బిజినెస్‌కు సంబంధించిన వివరాలపై చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.



## సెగలు పుట్టిస్తున్న దివ్య భారతి..


# క్వీన్ 2'కు భారీ షాక్..

## -రిలీజ్‌కు ముందే లీగల్ ట్రబుల్‌లో కంగనా సినిమా!



బాలీవుడ్ నటి కంగనా రనౌత్ కెరీర్‌లో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన చిత్రాల్లో 'క్వీన్' ఒకటి. 2014లో విడుదలైన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలతో పాటు భారీ విజయాన్ని కూడా అందుకుంది. ఇప్పుడు దాదాపు పదేళ్ల తర్వాత ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'క్వీన్ 2' తెరకెక్కుతోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమాకు ఇప్పుడు ఊహించని లీగల్ సమస్య ఎదురైంది. క్వీన్ 2పై రూ.250 కోట్ల న్యాయపరమైన వివాదం నెలకొనడం బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తాజా నివేదికల ప్రకారం, ఫాంటమ్ స్టూడియోస్ ముంబై హైకోర్టులో జియోస్టార్‌పై రూ.250 కోట్ల దావా వేసింది. తమ అనుమతి లేకుండానే క్వీన్ 2 ను రూపొందించారని, ఇది అసలు సినిమా మేధో సంపత్తి హక్కులను ఉల్లంఘించడమేనని సంస్థ ఆరోపిస్తోంది.ఫాంటమ్ స్టూడియోస్ వాదన ప్రకారం, 'క్వీన్' చిత్రానికి సంబంధించిన మేధో సంపత్తి హక్కుల్లో తమకు 50 శాతం వాటా ఉందని, సీక్వెల్‌లు లేదా అనుబంధ చిత్రాలు నిర్మించాలంటే తమ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొంది. 'క్వీన్ 2' నిర్మాణానికి సంబంధించి తమను ఎవరూ సంప్రదించలేదని, సీక్వెల్ నిర్మాణానికి తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఫాంటమ్ స్టూడియోస్ కోర్టుకు తెలిపినట్లు సమాచారం. ఈ కారణంగానే ఈ సినిమా తమ హక్కులను ఉల్లంఘిస్తోందని సంస్థ ఆరోపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ ఏడాది ఏప్రిల్‌లోనే ఫాంటమ్ స్టూడియోస్ ఈ వివాదంపై బహిరంగ ప్రకటన విడుదల చేసింది. అలాగే జియోస్టార్, దర్శకుడు వికాస్ బహల్‌తో పలుమార్లు చర్చలు జరిపి సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. అయితే ఆ చర్చలు ఫలించకపోవడంతో పాటు, 'క్వీన్ 2' షూటింగ్ పూర్తయిందని తెలిసిన తర్వాత సంస్థ కోర్టును ఆశ్రయించినట్లు బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ ఆరోపణలపై జియోస్టార్ అధికారికంగా స్పందించలేదు. అలాగే చిత్రబృందం కూడా ఈ వివాదంపై ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో కోర్టు విచారణ ఎలా సాగుతుంది? ఇరు పక్షాలు రాజీకి వస్తాయా? లేక న్యాయపోరాటం మరింత ముదురుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.

# ఇలాంటి యాక్షన్ రాలేదు!



'అందరూ 'టాక్సిక్' రిలీజ్ ఇన్నిసార్లు ఎందుకు వాయిదా పడిందనే విషయం గురించి మాట్లాడుతున్నారు. కానీ సినిమా కంటెంట్ ఎంత కొత్తగా ఉందో ఆలోచించడం లేదు. ఇలాంటి సినిమాలు ఎప్పుడొచ్చినా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిస్తాయి' అని చెప్పింది కథానాయిక హ్యూమా ఖురేషి. యశ్ హీరోగా నటిస్తున్న 'టాక్సిక్' సినిమాలో ఆమె ఓ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఆగస్ట్ 26న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ను కన్‌ఫర్మ్ చేసుకుంది. ఈ సందర్భంగా ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో హ్యూమా ఖురేషి సినిమా విశేషాలను పంచుకుంది.ఈ చిత్రంలోని కొన్ని భాగాలను మాత్రమే తాను చూశానని, భారతీయ సినిమాలో ఈ స్థాయిలో యాక్షన్‌ను ఇప్పటివరకూ చూడలేదని ఆమె చెప్పింది. 'ఇలాంటి సినిమాలు ఎప్పుడు రిలీజైనా సంచలనం సృష్టించడం ఖాయం. కంటెంట్‌తో పాటు మేకింగ్, యాక్షన్ ఘట్టాలు ప్రేక్షకుల్ని అబ్బురపరుస్తాయి. కథలోని పాయింట్ కూడా ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరుస్తుంది' అని హ్యూమా ఖురేషి తెలిపింది. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ సినిమా వివిధ భారతీయ భాషల్లో భారీ స్థాయి లో విడుదలకు సిద్ధమవుతున్నది.

# సందీప్ రెడ్డి వంగా బ్యానర్‌లో 'రోమాంచకం'..

## ఆసక్తికరంగా ఫస్ట్ గ్లింప్స్



అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో ఇండియన్ సినిమాను షేక్ చేసిన స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో ఒక సరికొత్త యూత్‌ఫుల్ లవ్ స్టోరీ రాబోతుంది. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ప్రణయ్ రెడ్డి వంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'రోమాంచకం' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. 'మేమ్ ఫేమస్' చిత్రంతో యూత్‌లో మంచి క్రేజ్ తెచ్చుకున్న యంగ్ హీరో సుమంత్ ప్రభాస్, '8 వసంతాలు' ఫేమ్ అనంతిక సనిల్ కుమార్ ఈ సినిమాలో లీడ్ రోల్స్ పోషిస్తున్నారు.నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రూపొందిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక గ్లింప్స్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ గ్లింప్స్ ప్రస్తుతం ఆకట్టుకుంటోంది. ప్రారంభంలో సముద్ర తీరం బ్యాక్‌డ్రాప్‌లో హీరో హీరోయిన్ల మధ్య సాగే బైక్ రైడ్స్, రొమాంటిక్ సీన్స్ ఎంతో ఆహ్లాదకరంగా సాగగా.. అంతా ప్రశాంతంగా సాగుతుందనుకున్న తరుణంలో గ్లింప్స్ ముగింపులో దర్శకుడు ఒక ఊహించని మైండ్ బ్లోయింగ్ ట్విస్ట్ ఇచ్చారు. హీరో హీరోయిన్లు ఇద్దరూ ఒకరినొకరు గట్టిగా చెంపదెబ్బలు కొట్టుకుంటూ 'ఐ హేట్ యూ' అని అరుచుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అంతవరకు కూల్‌గా సాగిన వాతావరణం, ఒక్కసారిగా ఇంటెన్స్ ఎమోషనల్‌గా మారిపోవడంతో ఈ ప్రేమకథలో సందీప్ రెడ్డి వంగా మార్క్ గట్టిగానే ఉండబోతోందని స్పష్టమవుతోంది. ఇక వైవిధ్యమైన కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని సెప్టెంబర్ 3, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది.

# వెంకీ అట్లూరి దర్శకత్వంలో నాని ?



అగ్ర కథానాయకుడు నాని ప్రస్తుతం 'ది ప్యారడైజ్' షూట్‌లో బిజీగా ఉన్నారు. ఆ సినిమా షూటింగ్ ఆలస్యం కావడంతో నానితో సినిమా చేయాలనుకున్న దర్శకులంతా వేరే హీరోల బాట పడుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. 'బ్లడీ రోమియో' కథను నానితో తీసేందుకు సిద్ధంగా ఉన్న సుజీత్ సైతం 'ది ప్యారడైజ్' లేట్ కారణంగానే 'ఓజీ 2'ను లైన్‌లో పెట్టే పనిలో పడ్డారని ఇన్‌సైడ్ టాక్. ఇదిలావుంటే.. నాని తాజాగా దర్శకుడు వెంకీ అట్లూరి కథకు ఓకే చెప్పారు. వీరిద్దరి మధ్య చాలాకాలంగా కథా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. ఎట్టకేలకు వెంకీ రీసెంట్‌గా చెప్పిన కథ నానిని బాగా ఆకట్టుకున్నదట.దాంతో ఆయన పచ్చజెండా ఊపినట్టు విశ్వసనీయంగా తెలిసింది. సూర్యదేవర నాగవంశీ ఈ సినిమా నిర్మిస్తారట. అందరూ అనుకుంటున్నట్టు దర్శకుడు సుజీత్ 'బ్లడీ రోమియో' కథను పక్కన పెట్టి 'ఓజీ 2'ను లైన్లోకి తెస్తే, 'ది ప్యారడైజ్' తర్వాత నాని చేసే సినిమా వెంకీ అట్లూరిదే అవుతుంది. ఒకవేళ సుజీత్ 'బ్లడీ రోమియో' సినిమానే ముందుకు తెస్తే, ఆ సినిమా పూర్తయ్యాక వెంకీ అట్లూరి సినిమా ఉంటుంది. ఏదేమైనా నాని లైనప్‌లో సరైన సినిమా వచ్చి చేరింది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సివుంది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com